మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట



# మూడంచెల నిఘా.. భద్రత కట్టుదిట్టం..

## స్ట్రాంగ్ రూమ్ తనిఖీ చేసిన ఎస్పీ హర్షవర్ధన్


ఎంట్రీ రిజిస్టర్‌లో సంతకం చేస్తున్న ఎస్పీ హర్షవర్ధన్

**మహబూబ్‌నగర్ బ్యూరో,మే 23 ప్రభాతవార్త :** పార్లమెంట్ ఎన్నికల్లో ఉపయోగించిన ఈవీఎంలను స్ట్రాంగ్ రూమ్‌లో మూడంచెల భద్రత వ్యవస్థ నడుమ కట్టుదిట్టంగా ఉంచినట్లు మహబూబ్‌నగర్ ఎస్పీ హర్షవర్ధన్ తెలిపారు. పాలమూరు యూనివర్సిటీలో ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ తనిఖీని ఎస్పీ హర్షవర్ధన్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రతా ఏర్పాట్లు ఎప్పటికప్పుడు 24/7 మూడంచెల భద్రతా నిఘా పెట్టాలని అలాగే సిసి కెమెరా అబ్జర్వేషన్ సక్రమంగా ఉండేలా అధికారులకు ఆదేశాలు జారీచేశారు. ఎస్పీ వెంట ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్‌కుమార్, డిసిఆర్‌బి డీఎస్పీ రమణారెడ్డి ఉన్నారు.


స్ట్రాంగ్ రూమ్ వద్ద ఎస్పీ, పోలీస్ అధికారులు

## భూసేకరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



సమీక్ష నిర్వహిస్తున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

వనపర్తి ప్రతినిధి, మే 23 ప్రభాతవార్త : జిల్లాలో ఆయా విభాగాల కింద చేపడుతున్న భూసేకరణ పనులు త్వరితగతిన పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులను ఆదేశించారు. భూసేకరణ , ముంపు గ్రామాల పునరావస కేంద్రాల్లో మౌలిక వసతుల ఏర్పాటుపై గురువారం ఉదయం ఐ.డి.ఒ.సి కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్ వారాంతపు సమీక్ష నిర్వహించారు. భూసేకరణ విషయాలలో అధికారులు క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న ఇబ్బందులకు అడిగి తెలుసుకున్నారు. ముంపు బాధిత గ్రామాల పునరావాస కేంద్రాల్లో మౌలిక వసతుల ఏర్పాట్లు వేగవంతం చేయాలని అధికారులను సూచించారు. భూసేకరణ , పునరావస కేంద్రాల్లో మౌలిక వసతుల ఏర్పాటు విషయంలో లైన్ డిపార్ట్మెంట్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. వర్షాకాలంలో ఇబ్బందులు తలెత్తకుండా ఇరిగేషన్ కాలువలు, చెరువు కాలువల స్థితిగతులను ముందుగానే తెలుసుకొని అవసరమైన మరమ్మతులు చేసేవిధంగా లష్కర్లను పంపించాలని ఇరిగేషన్ అధికారిని ఆదేశించారు. చెరువు కింద ఉన్న భూములు కబ్జా కాకుండా పరిరక్షించాలని సూచించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ యం.నగేష్ , భూసేకరణ డిప్యూటీ కలెక్టర్ సి.హెచ్ వెంకటేశ్వర్లు , ఆర్డిఓ పద్మావతి , పంచాయతీ రాజ్ కార్యనిర్వాహక ఇంజనీరు మల్లయ్య, ఇరిగేషన్ శాఖకు చెందిన ఇంజనీర్లు, భూసేకరణ విభాగం నుండి గోకుల్ దాస్ పాల్గొన్నారు.

## గ్రూప్-1 పరీక్ష పకడ్బందీగా నిర్వహించాలి

### జోగుళాంబ గద్వాల కలెక్టర్ బి.యం సంతోష్



గద్వాల ప్రతినిధి మే 23 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న టిఎస్పి ఎస్సి గ్రూప్-1 ప్రిలిమనరి పరీక్షను అత్యంత పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలిసారిగా నిర్వహిస్తున్న టిఎస్పి ఎస్సీ గ్రూప్-1 ప్రలిమినరీ పరీక్షన ఎంతో జాగ్రత్తగా , పారదర్శకంగా , ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా పగడ్బందీగా నిర్వహించాలన్నారు. జూన్ 9వ తేదీన ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు నిర్వహిసునతన్నట్లు టీఎస్పీ ఎస్సీ గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు జిల్లా నుండి 5231 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారని, వారికోసం 14 పరీక్ష కేంద్రాలకు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఉదయం 9గంటల నుంచి అభ్యర్థులకు పరీక్ష కేంద్రంలోకి అనుమతించడం జరుగుతుందని 10 గంటల తర్వాత పరీక్ష కేంద్రంలో ఎట్టి పరిస్థితుల్లో అనుమతించడం జరగదని తెలిపారు. అభ్యర్థులు తమ అడ్మిట్ కార్డుతో పాటు, ఆధార్, ఓటర్ ఐడి, పాన్ కార్డు లాంటి గుర్తింపు కార్డు బ్లూ/బ్లాక్ పాయింట్ పెన్ను తెచ్చుకోవాలని ప్రకటనలో కోరారు. పరీక్ష పకడ్బందీగా నిర్వహణ కోసం నలుగురు రూట్ ఆఫీసర్లను, నలుగురు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలతో పాటు 51 మంది ఐడెంటిఫికేషన్ ఆఫీసర్లు, 14 మంది డిపార్ట్‌మెంట్ అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు. పరిఖా కేంద్రాల్లో అబ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లను చేపట్టడం జరుగుతుందన్నారు. మరుగుదోడ్లు , త్రాగునీరు ఫాన్స్, లైట్స్, మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రాల్లోకి సెల్ ఫోన్, బ్లూతూట్ , ఇతర ఎలాక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదని, డిపార్ట్‌మెంటల్ అధికారులు పరీక్ష రోజున ఉదయం 8 గంటలకే పరీక్ష కేంద్రాలకు చేరుకుంటారని, పరీక్ష పూర్తయ్యే వరకు కేంద్రం నుండి ఎవరు కూడా బయటకు వెళ్లడానికి వీలు లేదన్నారు. పరీక్షా కేంద్రాల్లో విద్యుత్ సరఫరా నిరంతరాయంగా ఉండేలా చూసుకోవాలన్నారు. పరీక్షా కేంద్రంలోకి గుర్తింపు కార్డు లేకుండా ఎవరిని కూడా అనుమతించబడదని తెలియజేశారు.

## నేటి నుంచి ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు

- **పరీక్షలు రాయనున్న 10,304 మంది విద్యార్థులు**
- **పకడ్బందీగా ఇంటర్ పరీక్షల పర్యవేక్షణ డిఐఈఓ డా. సుమన్‌శ్రీధర్**



సమీక్ష నిర్వహిస్తున్న డిఐఈఓ శ్రీధర్ సుమన్

మహబూబ్‌నగర్ బ్యూరో,మే 23 ప్రభాతవార్త : ఈనెల 24 నుంచి జూన్ 1వ తేదీ వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పరీక్షల పర్యవేక్షణ బోర్డు నిబంధనల మేరకు పకడ్బందీగా ఉండాలని జిల్లా మాధ్యమిక విద్యాధికారి డా. శ్రీధర్ సుమర్ ఆదేశించారు. గురువారం మహబూబ్‌నగర్ ఇంటర్ విద్యా కార్యాలయంలో స్క్వాడ్ బృందాలకు, కస్టోడియన్లకు పరీక్షల నిర్వహణపై ముందస్తు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంటర్మీడియట్ పరీక్షల కన్వీనర్‌గా అన్ని అంశాల గురించి చర్చించారు. జిల్లాలో 21 పరీక్షా కేంద్రాలలో మొదటి సంవత్సరం 6585 మంది, రెండవ సంవత్సరం 3719 మంది విద్యార్థినీ, విద్యార్థులు మొత్తం 10,304 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుతున్నట్లు వెల్లడించారు. పరీక్షలు ఉదయం 9 గం.ల నుండి మధ్యాహ్నం 12 గం.ల వరకు, 2.30 గం.ల నుండి సాయంత్రం 5.30 గం.ల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షా నిర్వాహకులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి అంశాన్ని కూలంకశంగా పరిశీలించాలని అన్నారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు మంచినీరు, ఫ్యాన్లు, లైటింగ్ తదితర సౌకర్యాలు ఏర్పర్చడాన్ని పరిశీలించాలని అన్నారు. గ్రామాల నుంచి విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవడానికి వీలుగా ఆర్టీసి అధికారులు ప్రత్యేక బస్సులను ఉదయం 7 గం.ల నుంచి అందుబాటులో ఉంచాలని అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని, పరీక్ష కేంద్రానికి సమీపంలోని జిరాక్స్ కేంద్రాలను మూసి ఉంచేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో వైద్య సిబ్బందిని నియమించి ఫస్ట్ ఎయిడ్ సెంటర్ ఏర్పాటు చేసి అవసరమైన మందులు, ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు, హెల్త్ కిట్లను అందుబాటులో ఉంచాలని తెలిపారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో డీఈసీ సభ్యులు ఉమామహేశ్వర్, రవిందర్, స్క్వాడ్ బృందాలు, కార్యాలయ సిబ్బంది సందీప్, సాదిక్, అలీ పాల్గొన్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే కసిరెడ్డి



కల్వకుర్తి, మే 23 ప్రభాతవార్త: ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని గురువారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మర్యాద పూర్వకంగా ఆయన నివాసం వద్ద కలిశారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత సీఎంను కలిసి కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధికై పలు అంశాల గురించి చర్చించినట్లు తెలిపారు. సీఎంను కలిసిన వారిలో ఎమ్మెల్యే వెంట సురభి వెంకటేశ్వర రావు ఉన్నారు.

# పల్లెల్లో పంచాయతీ పోరు..?



- గ్రామ పంచాయతీ ఎన్నికలపై జోరుగా చర్చలు
- ఎన్నికల రిజర్వేషన్ల మార్పుపై ఊహాగానాలు
- రిజర్వేషన్లపై ఆశావాహుల్లో తీవ్ర ఉత్కంఠ
- పల్లెల్లో మొదలైన దావత్ల పర్వం

**బిజినేపల్లి,మే 23 ప్రభాతవార్త :** మొన్నటి వరకు గ్రామాల్లో పార్లమెంట్ ఎన్నికల హడావిడిలో మునిగి తేలిన నాయకులు ఇక గ్రామ పంచాయతీ ఎన్నికలపై దృష్టి పెట్టారు. ఏ క్షణంలోనైనా ఎన్నికల షెడ్యూల్ వెలువడవచ్చనే చర్చలు గ్రామాల్లో ఊపందుకోవడంతో ఇప్పటి నుంచే యువతను, కులసంఘ పెద్దలను, గ్రామస్తులను మచ్చిక చేసుకునేందుకు ఆశావాహులు ప్రయత్నిస్తున్నారు. తమ పంచాయతీ, వార్డుల్లో ఏ రిజర్వేషన్ వర్తిస్తుందోనని ఆరా తీస్తున్నారు. గత జనవరి 31తో సర్పంచ్‌ల పదవికాలం ముగియడంతో ప్రస్తుతం గ్రామాల్లో ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతోంది. ప్రస్తుతం ప్రభుత్వం గ్రామ పంచాయతీ ఎన్నికలపై ప్రభుత్వం దృష్టి సారించిందని సమాచారం. పల్లెల్లో గ్రామ పంచాయతీ ఎన్నికల సందడి నెలకొంది. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు ముగియడంతో అందరి చూపు సర్పంచ్ ఎన్నికలపై పడింది. ఇప్పటివరకు అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఏదో ఒక పార్టీ కోసం పని చేసిన గ్రామస్థాయినేతలు చాలా మంది ఈసారి సర్పంచ్ లేదా, ఎంపిటిసి గానో పోటీ చేయాలన్న ఉత్సాహంతో ఉన్నారు. దీంతో ఆశావహులు గ్రామాల్లో ఓటర్లను మచ్చిక చేసుకునేందుకు అప్పుడే ప్రయత్నాలు మొదలుపెట్టారు. వారం, పది రోజులుగా గ్రామాల్లో పలుకుబడి ఉన్నవారికి దావత్‌లు ఇస్తూ మచ్చిక చేసుకుంటున్నారు. పంచాయతీ ఎన్నికలు ఎప్పుడు వచ్చిన ఎదుర్కొనేందుకు ఆశావహులు సిద్ధమవుతున్నారు. ఎన్నికల్లో సత్తా చాటాలన్న ఉత్సాహంతో ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఎన్నికలపై ప్రభుత్వం నుంచి ఎలాంటి ప్రకటన వెలువడనప్పటికి ఆశావహులు మాత్రం ఇప్పటి నుంచే ప్రయత్నాలు మొదలుపెట్టారు.

**రిజర్వేషన్లపై ఉత్కంఠ...**

ప్రస్తుతం లోక్‌సభ ఎన్నికలు ముగియడం, జూన్ 4న ఓట్ల లెక్కింపు నేపథ్యంలో అందరి దృష్టి పంచాయతీ ఎన్నికలపై పడింది. బతుకు దెరువు కోసం పట్టణాలకు వెళ్లిన వారిలో కొందరు పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేయడానికి ఆసక్తి చూపుతున్నారు. ఎన్నికల బరిలో నిలబడడానికి గ్రామాలకు, తండాలకు రావడానికి సిద్ధమవుతున్నారు. ఆశావహుల్లో మాత్రం పంచాయతీ రిజర్వేషన్లపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. గత ప్రభుత్వం అమలు చేసిన పదేళ్ల కాలానికి సంబంధించి రిజర్వేషన్లకు ప్రస్తుత కాంగ్రెస్ సర్కారు స్వస్తి పలకబోతుందని ప్రచారం పల్లెల్లో జోరుగా ఊపందుకుంది. 2019 నాటి రిజర్వేషన్ల ప్రకారం సర్పంచ్ ఎన్నికలు నిర్వహిస్తారా? వాటి స్థానంలో కొత్తగా మారుస్తారా? అనే విషయం తేలాల్సి ఉంది. రిజర్వేషన్ల పదేళ్ల వరకు వర్తిస్తాయని నాడు చెప్పడంతో చాలాచోట్ల కొత్తగా వచ్చిన ఆవాశములు సర్పంచ్ పీఠమే లక్ష్యంగా పావులు కదుపుతున్నారు. ఇన్ని రోజులు సర్పంచ్ పీఠంపై కన్నేసిన నాయకులు రిజర్వేషన్లు మారితే అనుకూలమా? వ్యతిరేకమా? అనే టెన్షన్‌లో కొట్టుమిట్టాడుతున్నారు. ఈ ఏడాది జనవరి నెలలోనే పంచాయతీ ఎన్నికలు జరుగుతాయని భావించినప్పటికి, పార్లమెంట్ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల కావడంతో వాయిదా పడ్డాయి. లోక్‌సభ ఎన్నికలు ముగియడంతో సత్తా చాటుకోవాలని పట్టుదలతో ఉంటే గత వైభవాన్ని కొనసాగించాలని బిఆర్‌ఎస్ తహతహలాడుతోంది. బిజెపి శ్రేణుల్లో కూడా ఉత్సాహం కనిపిస్తోంది. మండలంలోని 35 గ్రామ పంచాయతీ పరిధిలో పంచాయతీ ఎన్నికల కోలాహలం ఇప్పటినుంచే కనిపిస్తోంది.

**నిబంధనలు ఏం చెబుతున్నాయి...**

ఎన్నికల్లో డిపాజిట్ గల్లంతైనా అభ్యర్థులు ఆరేళ్ల వరకు పోటీ చేయరాదనే నిబంధనను పట్టించుకోకుండా ఇప్పుడు మళ్లీ పోటీకి సై అంటున్న వారిపై ఫిర్యాదు చేసేందుకు ప్రత్యర్థులు వ్యూహాలు రచిస్తున్నారు. 2018లో సర్పంచ్, వార్డు సభ్యులుగా పోటీచేసి డిపాజిట్ రానివారి వివరాలను గ్రామాల వారిగా సేకరిస్తున్నట్లు సమాచారం. ఒకవేళ వీరు పోటీ చేసేందుకు ముందుకు వస్తే డిపాజిట్ గల్లంతు అంశం అడ్డువచ్చే అవకాశం ఉంటుందని చర్చ జరుగుతోంది. దీంతో గతంలో బలమైన అభ్యర్థులుగా రంగంలోకి దిగినా నిబంధనల ప్రకారం ప్రత్యర్థులు అడ్డుకునే అవకాశం ఉంది.

**రిజర్వేషన్లు కొనసాగుతాయా...?**

గత జనవరి 31తో సర్పంచ్‌ల పదవీకాలం ముగియడంతో కాంగ్రెస్ ప్రభుత్వం అవే రిజర్వేషన్లను కొనసాగించనుందా? లేక రొటేషన్ పద్ధతి తీసుకువస్తుందా అనే సందేహం నెలకొంది. ఇప్పటివరకు ప్రభుత్వం జిపి ఎన్నికల గురించి ఎక్కడా ప్రస్తావించలేదు. సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి గత ప్రభుత్వం రిజర్వేషన్లు 50 శాతానికి మించకుండా నూతన పంచాయతీరాజ్ చట్టంలో మార్పు తెచ్చింది. దీంతో బిసి రిజర్వేషన్ కోటా 34 శాతం నుంచి 23.81 శాతానికి తగ్గించింది. ఎస్టీలకు 5.73, ఎస్సీలకు 20.46 శాతం యథావిధిగా ఉంచింది. కాంగ్రెస్ ప్రభుత్వం బిసిలకు 42 శాతం పెంచుతామని పేర్కొన్న దరిమిలా కొంత స్పష్టత రావాల్సి ఉందని పలువురు రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు.

### పంచాయతీ ఎన్నికలు త్వరతగా నిర్వహించాలి....



గ్రామాల్లో సుమారు నాలుగు నెలల నుంచి ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతోంది. నిధుల లేమి, ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడి ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాలు అభివృద్ధికి నోచుకోవడం లేదు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే గ్రామ పంచాయతీ ఎన్నికలు త్వరగా నిర్వహించాలి.

*మూడావత్ గోవిందు నాయక్, గిరిజన సంఘం నాయకుడు*

### ఎలాంటి మార్గదర్శకాలు రాలేదు...



గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం ఇప్పటివరకు ప్రభుత్వం నుంచి ఎలాంటి మార్గదర్శకాలు రాలేదు. లోక్‌సభ ఎన్నికల ఫలితాల అనంతరం వచ్చే అవకాశాలు ఉన్నాయి. గ్రామాల్లో ప్రస్తుతం సర్పంచ్‌ల స్థానంలో ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతోంది.

**కథలప్ప ఎంపిడిఓ బిజినపల్లి**

# ఇది ముమ్మాటికీ రాజకీయ హత్యే..

- కాంగ్రెస్‌ది ప్రజాపాలన కాదు ప్రతీకార పాలన..
- శ్రీధర్‌రెడ్డి హత్యపై జ్యుడిషియల్ ఎంక్వయిరీ చేయాలి
- డిజిపికి ఫిర్యాదు చేసినా పట్టించుకోలే..
- మంత్రి జూపల్లిని క్యాబినెట్ నుంచి బర్తరఫ్ చేయాలి
- బీఆర్‌ఎస్ కార్యకర్తలపై దాడిని ప్రతిఘటిస్తాం..
- శ్రీధర్‌రెడ్డి కుటుంబానికి అండగా ఉంటాం
- మాజీ మంత్రి కెటిఆర్


శ్రీధర్‌రెడ్డి పార్థీవదేహానికి నివాళ్లు అర్పిస్తున్న కేటీఆర్

**కొల్లాపూర్, మే23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రేవంత్‌రెడ్డి సీఎంగా ప్రజాపాలన కాదు. ప్రతీకార పాలన కొనసాగుతుందని ఇది ముమ్మాటికి రాక్షస పాలన అని మాజీ మంత్రి కెటిఆర్ అన్నారు. గురువారం వనపర్తి జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గం చిన్నంబావి పరిధిలోని లక్ష్మీపల్లి గ్రామంలో బుధవారం అర్ధరాత్రి దారుణ హత్యకు గురైన బొడ్డు శ్రీధర్‌రెడ్డి (54) కుటుంబ సభ్యులను పరామర్శించి మృతుని అంతిమ యాత్రలో 5 కి.మీ. పాదయాత్రలో పాల్గొన్నారు. అనంతరం శ్రీధర్‌రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొల్లాపూర్ నియోజకవర్గంలో రాయలసీమ మాదిరిగా ఫ్యాక్షన్ రాజకీయాలు కొనసాగుతున్నాయని ఇది కాంగ్రెస్ రాక్షస పాలన అని, మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రోత్సహించి బిఆర్‌ఎస్ కార్యకర్తలపై గ్రామస్థాయిలో దాడులకు ప్రేరేపిస్తున్నారని శ్రీధర్‌రెడ్డి హత్య ముమ్మాటికి రాజకీయ హత్య అని ఈ సంఘటన వెనుక ఎంత పెద్ద వ్యక్తులు ఉన్నా ఉపేక్షించేది లేదని ఆయన అన్నారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో ఇప్పటికే పలు గ్రామాలలో కార్యకర్తలపై దాడులకు పాల్పడుతున్న సంఘటనలపై మా పార్టీ ప్రతినిధులు రాష్ట్ర డిజిపికి ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని, పోలీస్ యంత్రాంగం సంఘటనపై ఉదాసీనంగా వ్యవహరిస్తుందని ఇది మంచి పద్ధతి కాదని అన్నారు. ప్రజలకు రక్షణగా, శాంతి భద్రతలు కాపాడాల్సిన రక్షక భటులు చోద్యం చూస్తున్నారని అన్నారు. ఈ హత్యపై స్థానిక నియోజకవర్గ ఎమ్మెల్యే, క్యాబినెట్ మంత్రి జూపల్లి కృష్ణారావుదే పూర్తి బాధ్యత అని దగ్గరుండి దాడులు చేయిస్తున్నారని దుయ్యబట్టారు. ఈ సంఘటనపై జ్యుడిషియల్ ఎంక్వైరీ చేయాలని, వీలైతే సిట్ ఎంక్వయిరీ సైతం చేయాలని, మంత్రి జూపల్లిని కేబినెట్ నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ తమ పాలనలో ఫ్రెండ్లీ పోలీసింగ్ వ్యవస్థ ఉండేదని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో దాడులను ప్రోత్సహించే వ్యవస్థ తయారైందని అన్నారు. ఇది ప్రజాస్వామ్యానికి మంచి పద్ధతి కాదని అన్నారు. ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల నుండి కొల్లాపూర్ నియోజక వర్గంలో పలుచోట్ల టిఆర్‌ఎస్ కార్యకర్తలపై దాడులు జరుగుతున్నాయని వాటిపై ఇటీవల డిజిపికి సైతం ఫిర్యాదు చేశామని అంతులోనే ఈ సంఘటన చోటు చేసుకోవడం దారుణమన్నారు. మృతుడు శ్రీధర్‌రెడ్డి కుటుంబ సభ్యులకు తమ బిఆర్‌ఎస్ పార్టీ తరపున అండగా ఉంటామని హత్యలో పాల్గొన్న ఎంతటి వారినైనా వదిలిపెట్టకుండా శిక్షించాలని డిమాండ్ చేశారు. చిన్నంబావి మండల కేంద్రం నుంచి మృతుని స్వగ్రామం లక్ష్మిపల్లి వరకు సుమారు 5 కి.మీ.లు శవంతో అంతిమ యాత్రలో మాజీ మంత్రులు కెటిఆర్, శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎమ్మెల్యేలు గువ్వల బాలరాజు, ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి, ఎంపి అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, ఎంపిపి సోమేశ్వరమ్మ, జడ్పీటిసి వెంకటరమణమ్మ పాల్గొన్నారు.

## హత్యపై సీబీఐ విచారణ చేపట్టాలి

- **మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి**

చిన్నంబావి,మే 23 ప్రభాతవార్త : బిఆర్‌ఎస్ సీనియర్ నాయకులు బొడ్డు శ్రీధర్‌రెడ్డి (54) హత్యను కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఇది ముమ్మాటికి రాజకీయ హత్య అని ఈహత్య వెనుక మంత్రి జూపల్లి కృష్ణారావు హస్తం ఉందన్నారు. గురువారం లక్ష్మిపల్లి గ్రామంలో బొడ్డు శ్రీధర్‌రెడ్డి హత్య జరిగిన సంఘటన స్థలాన్ని పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ మండలంలో -మిగతా4లో..

## కరెంట్ తీసి..గొంతు కోసి..

**బీఆర్‌ఎస్ కార్యకర్త దారుణ హత్య** -4లో..

# ప్రతి పంటకూ ఫసల్ భీమా యోజన

- **వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలి**
- **అధికారులు బాధ్యతయుతంగా పని చేయాలి**
- **పంటల భీమాపై అవగాహన సమావేశంలో కలెక్టర్ జి. రవినాయక్**
- **పాల్గొన్న ఉమ్మడి జిల్లా వ్యవసాయ, ఉద్యానశాఖ, ప్రణాళిక శాఖ అధికారులు, రైతులు, కెవికె శాస్త్రవేత్తలు**

మహబూబ్‌నగర్ బ్యూరో,మే 23 ప్రభాతవార్త: ప్రతి రైతు పంటకు ఫసల్ భీమా యోజన పథకాన్ని అమలు చేసేలా చూడాలని, తెలంగాణ ప్రభుత్వం పిఎంఎఫ్‌బివై పథకాన్ని పునర్ ప్రారంభించిందని మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ జి. రవినాయక్ వెల్లడించారు. ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకంపై మహబూబ్‌నగర్ జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో గురువారం జిల్లా స్థాయి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన జిల్లాల వ్యవసాయశాఖ ఏడిలు, వ్యవసాయశాఖ అధికారులు, ఉద్యానశాఖ అధికారులు, కెవికె శాస్త్రవేత్తలు, ముఖ్య ప్రణాళిక అధికారులు రైతులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ రవినాయక్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన ద్వారా రైతుల నియంత్రణలో లేకుండా ప్రకృతి వైపరిత్యాల వలన పంట నష్టం జరిగితే ఆర్థిక నష్ట జరగకుండా భీమా రైతులకు ప్రయోజనకరంగా రిస్క్ కవరేజీ కల్పిస్తుందని అన్నారు. ప్రధానమంత్రి ఫసల్ భీమాయోజన పథకం వానాకాలం సీజన్ నుండి తెలంగాణ ప్రభుత్వం అమలు చేయాలని నిర్ణయించిందని అన్నారు. 2015,16 యాసంగలో ప్రారంభమైన ఫసల్ భీమా యోజనలో తెలంగాణ రాష్ట్రం 2019,20 యాసంగి వరకు కొనసాగి కొన్ని కారణాల వలన 2020,21లో వైదొలగిందని అన్నారు. వానకాలం 2024 నుండి తెలంగాణా ప్రభుత్వం తిరిగి పిఎం ఫసల్ భీమా యోజనలో చేరాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో అనుభవం ఉన్న అధికారులు, రైతులు శాస్త్రవేత్తలు తమ -మిగతా4లో..


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రవినాయక్

## ఘనంగా అన్నమాచార్యుల జయంతి

**- నృత్యకళాకారిణి చిగుళ్లపల్లి సంధ్యకు సన్మానం**



**జడ్చర్ల, మే23, ప్రభాతవార్త:** బాదేపల్లి పట్టణంలోని సంస్కార భారతి ఆధ్వర్యంలో ఘనంగా అన్నమాచార్య జయంతి ఉత్సవాలు నిర్వహించారు. పట్టణంలోని ప్రేమ్ రంగా గార్డెన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అన్నమాచార్య చిత్రపటానికి పూలమాల వేసి ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా సంగీత నృత్యకళాకారిణి చిగుళ్లపల్లి సంధ్య మాట్లాడుతూ సంస్కృతి ప్రాచీన సంప్రదాయాలను తెలిపే విధంగా అన్నమయ్య భక్తి గీతాలు, కీర్తనలు భారతీయ కళలకు జీవం పోస్తున్నాయని తెలిపారు. సంస్కృతి వాప్తి చెందడానికి ప్రతి కళాకారుడు కృషి చేయాలన్నారు. సంస్కార భారతి లలిత కళల ద్వారా సమాజాన్ని చైతన్య పరుస్తుందన్నారు. కళలకు పుట్టినిల్లు భారతదేశం అన్నారు. ఈ సందర్భంగా సంధ్య ఆలపించిన కీర్తనలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం చిగుళ్లపల్లి సంధ్యకు జ్ఞాపిక అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో గోనెల రాధాకృష్ణ, రామన్ సాత్విక్,చిగుళ్లపల్లి రాధాకృష్ణ,గీత , కేతన,కీర్తన,నందిని పాల్గొన్నారు.

## జూన్ 23న ప్రత్యూష ఇన్విటేషన్ డ్యాన్స్ పోటీలు



**అమరచింత మే 23 ప్రభాతవార్త :** ప్రత్యూష 15వ వార్షికోత్సవ వేడుక సందర్భంగా జూన్ 23న ప్రత్యేష డ్యాన్స్ ఇన్విటేషన్ పోటీలను నిర్వహిస్తున్నామని నిర్వాహకులు ప్రత్యూష డ్యాన్స్ మాస్టర్ చిన్న, సూరి తెలిపారు. గురువారం అమరచింత మున్సిపల్ కేంద్రంలో ప్రత్యూష డ్యాన్స్ ఇన్విటేషన్ కార్డులను పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి , కేశం నాగరాజుగౌడ్ ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర డ్యాన్స్ ఇన్విటేషన్ అమరచింత పట్టణంలో జడ్పిహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్నామని తెలంగాణ రాష్ట్రంలో డ్యాన్స్ పోటీలో పాల్గొనవలసిన వారు ఫోన్ నెంబర్ 9542404616 నెంబర్ సంప్రదించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో భరత్, అనిల్, వీరేష్ గౌడ్, ప్రదీప్, వినోద్, శ్రీకాంత్, రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అడ్డా కూలీలకు ఆశ్రయం కల్పించాలి

**తాసిల్దార్‌కు వినతి అందజేసిన బీసీ సేన నాయకులు**



**జడ్చర్ల, మే23, ప్రభాతవార్త:** జడ్చర్లలోని చౌరాస్తలో నిత్యం వందలాదిగా కూలీలు రోడ్డుపై నిలబడి కూలీ పనుల కోసం వేచి ఉంటున్నారని వారికి ఒక ఆశ్రయం కల్పించాలని బీసీ సేన జడ్చర్ల మండల నాయకులు కోరారు. ఆమేరకు గురువారం తాసిల్దార్ సత్యనారాయణరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అడ్డా కూలీలు రోడ్డుపై నిలబడడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. అడ్డా కూలీలకు ఎక్కడైనా స్థలం కేటాయించి నీడ, నీటి వసతి కల్పించాలని కోరారు. కార్యక్రమంలో బీసీ సేన మండల అధ్యక్షుడు నిరంజన్,జనరల్ సెక్రెటరీ నర్సింహులు, కే రాము, కే నాగరాజు, రమణాకుమార్, వెంకటేశ్, శివకుమార్ పాల్గొన్నారు.

## ఘనంగా బుద్ధుని జయంతి వేడుకలు



**కొత్తకోట మే 23 ప్రభాతవార్త :** కొత్తకోట మండలం కనిమెట్ల గ్రామంలో గురువారం బుద్ధి పౌర్ణిమ సందర్భంగా బుద్ధిని జయంతిని గ్రామ మాజీ సర్పంచ్ గాదం రాణి పరమేష్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ముందుగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విశ్వ మానవాళికి సమనాన్ని , ప్రేమ తత్వాన్ని , అహింసను, శాంతిని పంచిన బుద్ధుని బోధనలు సదా ఆచరణీయం , బుద్ధం శరణం గచ్చామి అని అన్నారు. జీవనకోటికి ప్రేమ తత్వాన్ని బోధించిన ఆ మహనీయుడు అని అన్నారు. అయన పంచిన ప్రేమను శాంతిని సమాజానికి తెలిపిన వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు వాకిటి, పరుశరాం, కావాలి రాఘవేంద్ర, నందిపేట సురేష్, గ్రామ నాయకులు కట్టెల నరసింహా రెడ్డి, జములన, చిన్నారెడ్డి గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఆశలకు నిర్వహించే ఎగ్జామ్స్‌ను రద్దు చేయాలి..

**ఆశ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కే సునీత**



**కొత్తకోట మే 23 ప్రభాతవార్త :** ఆశలకు నిర్వహించే ఎగ్జామ్స్ ను వెంటనే రద్దు చేయాలనీ ఆశ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కే సునీత డిమాండ్ చేశారు. గురువారం కొత్తకోట మండల కేంద్రంలో ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహించిన పల్స్ పోలియో డబ్బులను వెంటనే విడుదల చేయాలని పెండింగ్‌లో ఉన్న లెప్రసి డబ్బులను ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న ఒక నెల వేతనం విడుదల చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ , ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు జే భాగ్య , ఆశ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు మంజుల, రజిత, వరలక్ష్మి, చంద్రకళ, శ్వేత, కాంచన, పుష్ప, పద్మ, పావని, వెంకటేశ్వరమ్మ, దేవి, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో నిరూపయోగంగా తాగు నీటి ఫ్రీజర్, పట్టించుకోని అధికారులు...





**గద్వాల ప్రతినిధి మే 23 ప్రభాతవార్త :** ప్రభుత్వాసుపత్రి నందు వాటర్ ట్యాంక్ ఫ్రిజర్ నిరూపయోగంగా ఉందని రోగులు గురువారం లోకల్ యాప్ ప్రతినిధికి తెలిపారు. వాటర్ ట్యాంకు, ఫ్రిజర్ యందు త్రాగడానికి మంచినీళ్లు అందించాలని రోగులు, అక్కడికి వచ్చినటువంటి రోగుల బంధువులు కోరుతున్నారు గద్వాల జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వాసుపత్రిలో ఏర్పాటు చేసిన వాటర్ ఫ్రిడ్జ్ గత 3 నెలల నుంచి వాటర్ ట్యాంక్ పనిచేయడం లేదు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్నటువంటి రోగులకు రోగుల బంధువులకు త్రాగడానికి నీళ్లు లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. హాస్పిటల్ బయటికి వెళ్లి తాగడానకి నీళ్ళు తెచ్చుకోవాలంటే రోగులను వదిలిపెట్టి వెళ్లడానికి ఇబ్బందిగా ఉందని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్నటువంటి వాటర్ ట్యాంక్ పనిచేసే విధంగా చర్యలు చేపట్టి త్రాగడానికి మంచినీరు పోసి ఆసుపత్రికి వచ్చే రోగులకు, రోగి తరుపున వచ్చేవారికి త్రాగడానికి నీటి సదుపాయం అందించగలరని ఆసుపత్రికి వచ్చేవారు కోరుతున్నారు.

# మన్యంకొండలో వైభవంగా లక్ష్మీనరసింహ్మాస్వామి కళ్యాణమహోత్సవం..

**- సాంప్రదాయరీతిలో అమ్మవారి తలంబ్రాల ఘట్టం**

**- అలంకరణలో దర్శనమిచ్చిన స్వామి దంపతులు**

**- భక్తిపారవశ్యంతో పులకించిన భక్తులు**

**దేవరకద్ర,మే 23 ప్రభాతవార్త:** మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి అనుబంధ దేవాలయమైన శ్రీ లక్ష్మీనరసింహ్మాస్వామి (ఓబులేశు) దేవస్థానంలో స్వామి వారి కళ్యాణమహోత్సవం గురువారం అంగరంగా వైభవంగా జరిగింది. ప్రతి ఏడాది స్వామి వారి కళ్యాణమహోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ పవిత్ర కార్యక్రమాన్ని కన్నులపండులా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం గర్భగుడి నుండి దేవస్థానం ముందున్న మండపం స్వామి వారిని శేషవాహనంపై తీసుకవచ్చారు. అనంతరం స్వామి వారి కళ్యాణమహోత్సవాన్ని సాంప్రదాయరీతిలో ప్రారంభించారు. ఈ సందర్భంగా పురోహితుల వేధమంత్రాల మద్య అమ్మవారి మంగళసూత్రధారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి తరలి వచ్చిన భక్తులు అమ్మవారి ఈ కళ్యాణ ధారణ తిలకించి భక్తి పారవశ్యంతో పులకించిపోయారు. భక్తుల హరినామశ్చరణతో కళ్యాణమహోత్సవం జరిగే ప్రాంతం మారు మోగింది. అలాగే ఆచారం ప్రకారం స్వామి దంపతుల తలంబ్రాల ఘట్టాన్ని



కళ్యాణమహోత్సవానికి హాజరైన భక్తులు

నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి దంపతులకు ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు,తదితర పూజలను నిర్వహించారు. అనంతరం స్వామి వారిని మళ్ళి గర్భగుడిలోకి తీసుకెళ్ళారు. అక్కడ కూడ వివిద పూజలను నిర్వహించారు. ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు నిర్వహించారు.

**అలంకరణలో దర్శనమిచ్చిన స్వామిదంపతులు..**

మన్యంకొండలో శ్రీ లక్ష్మీనరసింహ్మాస్వామి వారి కళ్యాణమహోత్సవం సందర్భంగా స్వామి దంపతులు దేవస్థానం ఆవరణలో ఊరేగుతూ అలంకరణలో భక్త కోటికి దర్శనమిచ్చారు.



మంగళసూత్రధారణలో చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్



శేషవాహనంపై అలంకరణలో స్వామి దంపతులు

రకరకాల పూలు,బంగారు ఆభరణాలతో స్వామి దంపతులను అలంకరించారు. ఆ కార్యక్రమాన్ని కనులారా తిలకించడానికి జిల్లా నలుమూలల నుండి భక్తులు మన్యంకొండకు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్, అళహరి రామకృష్ణ, ఈఓ శ్రీనివాసరాజు,ప్రధాన పూజారులు రాజేశ్,నరసింహ్మయ్య, పాల కమండలి సభ్యులు,పర్యవేక్షకుడు నిత్యానందచారి,సిబ్బంది సుదర్శన్, నారాయణ రెడ్డి,శ్రీకాంత్,కోటకద్ర నాయకులు మల్లు నరసింహ్మారెడ్డి, పాలకమండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో సమస్యలు పరిష్కరించండి : సీపీఎం డిమాండ్

**రోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న డాక్టర్లు, సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి..**

**పేదలకు అందని ద్రాక్షలా వైద్యం**

**జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, దృష్టి సారించాలి..**





గద్వాల ఏరియా ఆసుపత్రిలో రోగుల నుండి సమస్యలు తెలుసుకుంటున్న సీపీఎం కార్యదర్శి వెంకటస్వామి

**గద్వాల ప్రతినిధి మే 23 ప్రభాతవార్త :** పేదలకు నాణ్యమైన వైద్యం అందేలా చర్యలు చేపట్టాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వెంకట్ స్వామి డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో నిత్యం సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే సమస్యలను పరిష్కరించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఏ. వెంకటస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం స్థానిక జిల్లా ఆసుపత్రిని సందర్శించి ఇన్చార్జి సూపరింటెండెంట్ నవీన్ క్రాంతి తో మాట్లాడి రోగులను కలిసి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఆసుపత్రిలో రోగులకు అవసరమైన అన్ని రకాల సౌకర్యాలు లేవని అన్నారు. జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ కొందరు సిబ్బంది నిర్లక్ష్యం బాధ్యతరహిత్యం వల్ల రోగులకు ప్రభుత్వ ఆసుపత్రి పై నమ్మకం పోతుందని అన్నారు. ఆసుపత్రిలోని స్కానింగ్ మిషన్లు ఫ్యాన్లు జనరేటర్ మెయింటెన్స్ సరిగా లేకపోవడం వల్ల తరచుగా రిపేర్లకు వస్తున్నాయని దీని వల్ల రోగులకు బయటకు వెళ్లి సొంత డబ్బులతో స్కానింగ్ తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు ఒకవేళ స్కానింగ్ ఇక్కడ చేసినా కావలసిన మందులు పూర్తిస్థాయిలో అందుబాటులో లేవని, త్రాగడానికి మంచినీళ్ళని సైతం బయటకు కోనుక్కోవలసిన దౌర్భగ్య పరిస్థితి ఏర్పడిందన్నారు. సెక్యూరిటీ నుండి వైద్యుని వరకు రోగులకు, పేషంట్ల వెంట వచ్చిన వారిని చీదరించుకోవడమే కనిపిస్తుందని రోగుల పట్ల వైద్యులు సిబ్బంది వ్యవహరించే తీరు సరిగా లేదని సిబ్బంది వ్యవహరించే తీరు వల్ల ప్రభుత్వ ఆసుపత్రి పై ప్రజల్లో నమ్మకం పోతుందని అన్నారు. సిబ్బంది నిర్లక్ష్యం అత్యంత స్పష్టంగా కనిపిస్తోందన్నారు. చిన్నపిల్లల తల్లుల వార్డులో వాష్ రూమ్ లీకెజీ కారణంగా మూసివేశారని జనరల్ ఫిమేల్ వార్డులో ఒకే బెడ్ పై ఇద్దరు రోగులకు చికిత్స అందిస్తున్నారని కొందరి రోగులను ఆరు బయటనే ఉంచారని బెడ్ ల కొరత తీవ్రంగా ఉందని అన్నారు. 2022 సంవత్సరం నుండి ఇప్పటివరకు 76 లక్షల కరెంట్ బిల్లులు బకాయిలో ఉండటం ఆశ్చర్యకరమని అన్నారు. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఐజకు చెందిన అరుణ అనే బాలింత, ఏప్రిల్ 19 వ తేదీన సిజేరియన్ చేయించుకున్నదని వారం రోజుల తర్వాత ఇంటింటికి వెళ్లారని ఇన్ఫెక్షన్ అయినట్టుగా గమనించి మళ్లీ వెంటనే ఆసుపత్రికి వచ్చారని రెండు రోజులు ట్రీట్మెంట్ చేసి ఏమీ కాదు అని చెప్పి మళ్ళీ పంపించారని ఇంటికి వెళ్ళిన తర్వాత నొప్పి తీవ్రం కావడంతో మళ్లీ ఆస్పత్రికి వచ్చారని ఆపరేషన్ అయిన బాలింతను ట్రీట్మెంట్ సరిగ్గా ఇవ్వకపోవడం వల్ల ఇన్ఫెక్షన్ అయిందని మూడవసారి ఆప్పత్రికి వచ్చినా డాక్టర్లు సరిగ్గా పట్టించుకోవడంలేదని పేషెంట్ తరపు బంధువులు తెలిపినట్లు చెప్పారు. దీన్ని బట్టి రోగుల పట్ల డాక్టర్లు వ్యవహరిస్తున్న తీరు ఏ విధంగా ఉందో ఆర్థం అవుతుందని అలాంటి డాక్టర్లు వ్యవహరిస్తున్న తీరు ఏ విధంగా ఉందో అర్థం అవుతుందని అలాంటి డాక్టర్ల పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కమిషనర్ పరిశీలించి వెళ్ళిన తర్వాత కూడా ఆసుపత్రిలో సిబ్బంది తీరు మారకపోవడంతో శోచనీయమని ఆసుపత్రి పై ఇన్ని రకాల ఆరోపణలు వస్తున్న క్రమంలో సూపరిండెంటెంట్ గా ఉన్న డాక్టర్ కిషోర్ కుమార్ నెలరోజుల పాటు సెలవులో వెళ్ళటంలో ఉన్న అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఆసుపత్రికి రోజు 400 మంది పేషెంట్లు వస్తుండగా సోమవారం లాంటి ప్రత్యేక రోజుల్లో 800 వరకు రోగులు వస్తున్నారని తెలిపారు. ఆసుపత్రిలో సరిపడినంత మంది డాక్టర్లు, వైద్య సిబ్బంది లేకపోవడం వల్ల ఉన్నవారిపైనే పని ఒత్తిడి పెరుగుతోందని అన్ని రకాల వైద్యాలకు సరిపడినంత డాక్టర్లు లేకపోవడం వల్ల కాంట్రాక్టు సిబ్బందితోనే వైద్యం చేయిస్తున్నారని తెలిపారు. జనరల్ మెడిసిన్‌లో ఒక్క రెగ్యులర్ వైద్యుడు లేరని, జనరల్ సర్జన్, సివిల్ అసిస్టెంట్ జనరల్ మూడు పోస్టులు, అనస్తీసియాలో ఇద్దరూ ఈఎన్‌టి ఆర్థోపెడిక్ లో ఒక్కరు రెగ్యులర్ వాళ్ళు లేరని ఆప్తమాలజిస్టులో ఒకరు సైక్రియాటిస్టు రెండు పల్మనాలజిస్టు, డెంటల్, రేడియాలజీలో డెర్మటాలజీలో ఒక్కరు లేరని హెడ్ నర్స్‌లో ఏడు పోస్టులు స్టాఫ్ నర్స్‌లో 43 పోస్టులు మిడ్ వైఫ్ లో రెండు ఏఎన్ఎంలో 8 ల్యాబ్ టెక్నిషియన్ ఏడు పోస్టులు ఖాళీగా ఉన్నాయని అన్నారు. ఆసుపత్రిలో 145 బెడ్స్ గానూ కేవలం 35మంది మాత్రమే శానిటేషన్ సిబ్బంది పనిచేస్తున్నారని అన్నారు. ఆసుపత్రిలో మెనూ ప్రకారం భోజనం పెట్టడం లేదని వడ్డించే భోజనం క్వాలిటీ, క్వాంటిటీ రెండు తక్కువగా ఉన్నాయని అన్నారు.దీనివల్ల ఆసుపత్రిలోని రోగులు నిత్యాన్నదాన సత్రానకి వెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు సిబ్బంది నియామకంలో కూడా కోట్లాది రూపాయలు చేతుల మారినట్లు ఆరోపణలు వస్తున్నాయని ఎటువంటి నోటిఫికేషన్ లేకుండా , స్క్రీనింగ్ కమిటీ లేకుండా నియామకాలు చేశారని విమర్శించారు జిల్లా వైద్యధికారులు సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అక్రమ పద్ధతిలో నియామకాలు చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అన్నారు. జిల్లాలో ప్రజా వైద్యంలో ఏకైక దిక్కుగా ఉన్న జిల్లా కేంద్ర ప్రభుత్వాసుపత్రిపై జిల్లా అధికారులు ప్రజాప్రతినిధులు దృష్టి సారించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆసుపత్రికి కావలసిన వైద్య సిబ్బందిని డాక్టర్లను కావలసిన సౌకర్యాలను మెరుగుపరిచే విధంగా తక్షణ చర్యలు చేపట్టాలని, ఆస్పత్రిలో ఉన్న రోగులతో పాటు వారి వెంట ఉన్న సహాయకులకు కూడా భోజనం అందించాల్సిన కాంట్రాక్టర్ కేవలం రోగికి మాత్రమే అది కూడా నాణ్యతలేని భోజనం అందిస్తున్న కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వివి నరసింహ ఉప్పేర్ నరసింహ నాయకులు రంగన్న కళ్యాణ్ రంగన్న కళ్యాణ్ రాముడు పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగ విత్తనమేళా వినియోగించుకోవాలి



విత్తన గోదాంలో సంచులను పరిశీలిస్తున్న డా. ఎం. మల్లారెడ్డి

**బిజినపల్లి,మే 23 ప్రభాతవార్త :** దక్షిణ తెలంగాణ మండలంలోని చాలా ప్రాంతాలలో రైతులు దుక్కులు దున్ని వానాకాలం సాగుకు సిద్ధమవుతున్నారని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం సహ పరిశోధన సంచాలకులు డా. ఎం. మల్లారెడ్డి తెలిపారు. శుక్రవారం నిర్వహించే విత్తన మేళాను రైతాంగం వినియోగించుకోవాలని ఆయన సూచించారు. డా. ఎం. మల్లారెడ్డి మాట్లాడుతూ వచ్చేనెల 2,వ వారాలలో నైరుతి ఋతుపవనాలు తెలంగాణలో ప్రవేశిస్తాయని వివరించారు. భూమి చలువకు చేరుకున్న తర్వాతనే నాణ్యమైన విత్తనాన్ని విత్తుకోవాలని రైతాంగానికి సూచించారు. సాగుకు సిద్ధపడుతున్న రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించే సదుద్దేశంతో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం పాలెం వారి ఆధ్వర్యంలో విత్తనమేళా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ రకాల పంటలకు సంబంధించిన విత్తనాలను విక్రయించడానికి అందుబాటులో ఉండడంతో పాటు శాస్త్రవేత్తలు పంటల సమగ్ర యాజమాన్యంపై సమాచారం రైతాంగానికి తెలియజేస్తారని వివరించారు. శాస్త్రవేత్తల సలహాలు, సూచనలు పాటించి రైతులు సమగ్ర వ్యవసాయ విధానాలను అవలంబించి నాణ్యమైన విత్తనంతో అధిక దిగుబడులు పొందాలని కోరారు. రైతాంగానికి నాణ్యమైన విత్తనం అందించడమే లక్ష్యంగా పాలెం వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు, సిబ్బంది పని చేస్తున్నట్లు వివరించారు. ఉమ్మడి పాలమూరు జిల్లాతో పాటు దక్షిణ తెలంగాణ జిల్లా రైతాంగం విత్తనమేళాకు హాజరై సలహాల, సూచనలు పొందాలని కోరారు.

## జిల్లా పేరు రాష్ట్రస్థాయిలో నిలబెట్టాలి..

**తెలంగాణ టీ 20 జట్టుకు పాలమూరు ఎంపిక కావడం గర్వకారణం**

**మహబూబ్‌నగర్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్**



క్రీడాకారులతో మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో, మే 23 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ పేరును రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయిలో నిలబెట్టాలని, జిల్లాకు మరింత పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని మహబూబ్‌నగర్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్ ఆకాంక్షించారు. మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని దొడ్డలోనిపల్లి వద్ద మహబూబ్‌నగర్ క్రికెట్ అసోసియేషన్ గ్రౌండ్‌లో శుక్రవారం నుండి తెలంగాణ టి 20 క్రికెట్ లీగ్ పోటీలు కొనసాగుతున్నాయి. ఈ లీగ్‌లో మహబూబ్‌నగర్ జట్టు ఎంపిక కావడంతో క్రీడాకారులను చైర్మన్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టాన్ని నమ్ముకుని జీవించే ఈ పాలమూరు బిడ్డలు రాష్ట్రస్థాయిలో ఆడడానికి వెళుతున్న క్రీడాకారులందరికి విజయం చేకూరాలని ఆకాంక్షించారు. క్రీడాకారులకు తన పూర్తి సహకారం ఉంటుందని చెప్పారు. అనంతరం క్రీడాకారులకు క్రికెట్ కిట్‌ను, ట్రాక్ సూట్ అందజేశారు. కార్యక్రమంలో ఎంబిసిఏ ఎం. రాజశేఖర్, ఉపాధ్యక్షులు సురేష్‌కుమార్, కృష్ణమూర్తి, కోచ్‌లు గోపాలకృష్ణ, అబ్దుల్లా, శ్రీనివాస్ పాల్గొన్నారు.



క్రీడాకారులకు ట్రాక్ సూట్ అందజేస్తున్న చైర్మన్ ఆనంద్‌గౌడ్

## నరసింహస్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**కోయిల్‌కొండ,మే 23 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో ఉన్న శ్రీ లక్ష్మి నరసింహస్వామి దేవాలయంలో నిర్వహించిన శ్రీ లక్ష్మి నరసింహస్మామి కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే పర్ణికరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందు ఎమ్మెల్యేకు ఆలయ పూజారులైన రఘురామచారి, రాఘవేంద్ర రావు, గురురాజాలు ఘనంగా స్వాగతం పలికారు. అదేవిధంగా భక్తులు శ్రీ లక్ష్మి నరసింహస్వామిని దర్శించుకుని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జి. రవి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై. విద్యాసాగర్‌గౌడ్, ఎంపిటిసిలు రోజా జగన్‌గౌడ్, మహేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రవినాయక్, రామునాయక్, గౌస్, పి.శేఖర్, నరేష్, సందీప్ పాల్గొన్నారు.

### రూ.2449 ధర పలికిన సోన

**దేవరకద్ర,మే 23 ప్రభాతవార్త:** దేవరకద్ర వ్యవసాయమార్కెట్ యార్డుకు గురువారం రైతులు 54 కింటాళ్ళ సోన(ఆర్ఎన్ఆర్) ధాన్యాన్ని విక్రయానికి తీసుకవచ్చారు.వీటికి అత్యధికంగా కింటాల్‌కు రూ.2449 ధర పలికింది.అతి తక్కువగా రూ.2369 ధర పలికింది.అలాగే 104 కింటాళ్ళ ఆముదాలను రైతులు విక్రయానికి తీసుకవచ్చారు.వీటికి అత్యధికంగా కింటాల్‌కు రూ.5470 ధర పలికింది.అలాగే అతితక్కువగా కూడ అంతే ధర పలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు.

### గుండెపోటుతో గీత కార్మికుడు మృతి



లక్ష్మయ్యగౌడ్ (ఫైల్)

**బిజినేపల్లి,మే 23 ప్రభాతవార్త :** మండలంలోని కారుకొండ గ్రామంలో బుధవారం రాత్రి లక్ష్మయ్యగౌడ్ (60) గీత కార్మికుడు గుండెపోటుతో గురువారం చనిపోయాడని కుటుంబీకులు తెలిపారు. కులవృత్తి అయిన గీత కార్మిక వృత్తినే చేసుకుంటూ జవనం సాగించేవాడని వివరించారు. కుటుంబ పోషణకు పెద్దదిక్కైన లక్ష్మయ్యగౌడ్ మృతితో బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గౌడ కులస్తులు, గ్రామస్తులు కోరారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు గ్రామాల్లో పెరుగుతున్న ఆశావహులు

- సర్పంచులు,ఎంపిటీసీలు,జెడ్పీటీసీల ఎన్నికలకు తీవ్ర పోటీ
- తమ అభ్యర్థుల్ని సిద్ధం చేసుకుంటున్న ఆయా పార్టీలు
- జూన్ నెలాఖరుకు నోటిఫికేషన్ వెలువడే అవకాశం..?
- సర్పంచులకు టెన్త్ అర్హత తప్పనిసరైతే పదవులనాశించే ఆశావహులైన నిరక్షరాస్యులు వెనకడుగు..?



**భూత్పూర్,మే23,ప్రభాతవార్త:** అసెంబ్లీ,పార్లమెంట్ ఎన్నికలు ముగిసాయి.ఇక ఆయా పార్టీలు తమ దృష్టిని స్థానిక సంస్థలపై మరల్చాయి.స్థానిక సంస్థల ఎన్నికలు వచ్చే నెలాఖరుకు నోటిఫికేషన్ వెలువడనుందని పలువురు రాజకీయ నాయకులు భావిస్తున్న నేపథ్యంలో ఆయా గ్రామాలు,మండలాల్లో సర్పంచులు,ఎంపీటీసీలు,జెడ్పీటీసీ పదవుల్లో తమ ప్రాభవాన్ని చాటు కునేందుకు సన్నద్ధమౌతున్నాయి.ఈసారి స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచు అభ్యర్థులకు కనీస అర్హత టెన్త్ ఉండాలనే ప్రతిపాదన వెలువడుతున్న నేపథ్యంలో గ్రామాలో సర్పంచ్ పదవులాశించే నిరక్ష్యరాస్యులు పోటీ నుంచి తప్పుకునే అవకాశాలున్నందున చాలా మంది గ్రామాల్లో అప్పట్లో కొన్ని అనివార్య పరిస్థితుల కారణంగా చదవ లేకపోయిన నిరక్ష్యరాస్యులైన ఆశావహులు సర్పంచ్ పోటీ వెనకడుగు వేసే అవకాశాలు లేకపోలేవని పలువురు మేధావులు, రాజకీయ నాయకులు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.రాష్ట్రంలో ఆర్నెళ్ల క్రితం అధికారాన్ని హస్తగతం చేసుకున్న కాంగ్రెస్ స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా తన సత్తాను చాటేందుకు విశ్వప్రయత్నాలు సాగిస్తోంది.స్థానిక సంస్థల్లో పట్టు సాధిం చేందుకు బీఆర్ఎస్,బీజేపీలు కూడా గట్టిగానే పోరాడుతున్నాయి.గత స్థానిక సంస్థల ఎన్నికల్లో గత బీఆర్ఎస్ ప్రభుత్వం చాలా మటుకు సర్పంచులు,ఎంపీటీసీలు,జెడ్పీటీసీలు,ఎంపిపిలు,మున్సిపల్,జెడ్పీ చైర్మన్ పదవుల్ని కైవసం చేసుకుంది. తన పూర్వ వైభవాన్ని చాటుకునేందుకు ఈసారి బీఆర్ఎస్ గట్టి ప్రయత్నాలే చేస్తోందని తెలుస్తోంది.మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ తమ అభ్యర్థుల్ని గెలిపించుకునేందుకు తమ ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది.ఇక అధికార పార్టీ కాంగ్రెస్ కూడా ఇటీవల గెలుపు ఊపును కొనసాగించి స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా సాధ్యమైనన్ని సర్పంచులు,ఎంపీటీసీలు,జెడ్పీటీసీ పదవులు కైవసం చేసుకునేందుకు ఊరూరా స్థానిక నేతల్ని కూడగట్టుకునే ప్రయత్నాలు సాగిస్తోందని తెలుస్తోంది.ఆపరేషన్ జైనింగ్,ఆపరేషన్ ఆకర్ష్‌లను విస్తృతం చేసి ఇతర పార్టీల నాయకులు,కార్యకర్తల్ని కాంగ్రెస్‌లో చేర్చుకుంటూ స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ పార్టీని బలోపేతం చేసేందుకు ఆయా నియోజక వర్గాల కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తమ వంతు పాత్ర నిర్వర్తిస్తున్నారనే చెప్పాలి. భూత్పూర్ మండలంలో కీలక నేతలు సైతం అధికార పార్టీ కాంగ్రెస్‌లో చేరారు.ఈ కోవలో ఎంపిపి కదిరే శేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ ఎస్సీ సెల్ కీలక నేత బోరింగ్ నర్సింహులు దేవరకద్రఎమ్మెల్యే జిమధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్) సమక్షంలో కాంగ్రెస్ చేరి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.ఇక భూత్పూర్ మండలంలో ఉన్న 18మంది గ్రామపంచాయతీలకు సర్పంచులు,పది మంది ఎంపీటీసీ పదవులకు అభ్యర్థుల మధ్యతీవ్ర పోటీనెలకొంది.ఒకవేళ సర్పంచి పదవికి టెన్త్ తప్పనిసరి అనే నిబంధన అమలైతే మాత్రం కొంత మంది పోటీ నుంచి నిష్క్రమించేఅవకాశాలు లేకపోలేవనిపలువురు అభిప్రాయంవ్యక్తం చేస్తున్నారు.

## నేడు పెనిమిళ్లలో బొడ్రాయి వార్షికోత్సవం

**ఉప్పునుంతల,మే 23 ప్రభాతవార్త:** మండల పరిధిలోని పెనిమిళ్ల గ్రామంలో శుక్రవారం బొడ్రాయి వార్షికోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు బొడ్రాయి నిర్వహణ కమిటి సభ్యులు తెలిపారు. బొడ్రాయి కార్యక్రమంలో భాగంగా ఉదయం 5 గం.లకు ఆలయాల శుద్ధి, అలంకరణ అనంతరం ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 8 గం.లకు గ్రామ దేవతలైన కోటమైసమ్మ, పెద్దమ్మ, పోచమ్మ దేవతలకు బోనాల సమర్పణ ఉంటుందని వివరించారు. ఉదయం 9 గం.లకు ఆలయంలోని కనకదుర్గ అమ్మవారికి జలాభిషేకము చేసిన అనంతరం హోమ నిర్వహణకు ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.సాయంత్రం ఏడుగంటలకు పద్మశ్రీ అవార్డు గ్రహీత పద్మాలయ దేవిచే సీతా కళ్యాణం హరికథ పారాయణం ఉంటుందని వారు తెలిపారు.కార్యక్రమాలలో గ్రామప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని బొడ్రాయి వార్షికోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

## పశువులు కోల్పోయిన రైతులను ఆదుకోవాలి



పిడుగు పాటుకు గురై మృతి చెందిన పశువులు

**మాగనూరు, మే23 ప్రభాతవార్త:** అకాల వర్షం కారణంగా పిడుగు పడి పశువులు కోల్పోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని మాగనూరు మండలం అమ్మపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు కృష్ణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారాయణపేట జిల్లా మాగనూరు మండల పరిధిలోని అమ్మపల్లి గ్రామంలో గురువారం సాయంత్రం ఈదురుగాలులు ఉరుములతో కూడిన భారీ వర్షానికి వ్యవ సాయ పొలం దగ్గర ఉన్న ఆవు,దూడ (2) పిడుగుపాటుకు మృతి చెందాయి.ఆ రైతు కన్నీరు కారుస్తున్నారు. అలాంటి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

- వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్




వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**వనపర్తి ప్రతినిధి మే 23 ప్రభాతవార్త:** వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు గురువారం గోపాల్ పేట మండల కేంద్రంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు .రైతులు ధాన్యం కేంద్రానికి ధాన్యం తెచ్చిన వెంటనే వేమెంట్ చేసి సంచుల్లో నింపాలని, ఎట్టిపరిస్థితుల్లో ధాన్యం వర్షంలో తడవడానికి అవకాశం లేకుండా చూడాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని సైతం టార్పాలిన్ కవర్లతో కప్పాలని, కేంద్రానికి ధాన్యం వచ్చినప్పుడు హమాలీల కొరత లేకుండా చూసుకోవాలని సూచించారు. బరువు కొలిచే యంత్రాలు, గన్నీ బ్యాగులు, తేమ కొలిచే యంత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని చెప్పారు ఈ సందర్భంగా కలెక్టర్ అక్కడే ఉన్న పలువురు రైతులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు రైతుల నుంచి ఎంత ధాన్యం కొనుగోలు చేశారు, తరలించిన ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని కేంద్రం ఇంఛార్జిలకు సూచించారు. ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత వెంటనే ఆన్లైన్‌లో నమోదు చేసి రెండు రోజుల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఎమ్మార్వో శ్రీనివాసులు,ఎంపీడీఓ శంకర్ నాయక్, ఎంపీఓ ఉసేనప్ప, ఏపీఓ నరేందర్, ఏపీఎం చంద్రకళ, పంచాయతీ కార్యదర్శి బాలరాజు, తదితరులు ఉన్నారు.

## శుభకార్యానికి హాజరైన ప్రశాంత్‌రెడ్డి




**దేవరకద్ర,మే 23 ప్రభాతవార్త:** కొత్తకోట మండలం సోషల్ మీడియా కన్వీనర్ గట్టు మల్లేష్ యాదవ్ కుమారుడు క్రాంతితేజ్ యాదవ్ పుట్టిన రోజు వేడుకలకు గురువారం దేవరకద్ర నియోజకవర్గ బిజెపి ఇంఛార్జి కొండ ప్రశాంత్‌రెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా చిన్నారిని ఆయన ఆశీర్వదించారు. కార్యక్రమంలో అసెంబ్లీ కో కన్వీనర్ భరత్‌భూషణ్, కొత్తకోట పట్టణ అధ్యక్షుడు నవీన్‌కుమార్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాఘవేందర్‌రెడ్డి, టిజి మహేష్, బూత్ అధ్యక్షుడు వెంకటేష్, అమరేందర్‌రెడ్డి,బాలరాజ్,శ్రీనివాస్‌రెడ్డి,వెంకటేష్, అమరేందర్‌రెడ్డి, బాలరాజు, శ్రీనివాస్‌రెడ్డి, చంటి, వీరేష్, మణిదీప్, అంజి పాల్గొన్నారు.

## మృతి చెందిన మిత్రుడి కుటుంబానికి అండగా నిలిచిన ఎస్సెస్సీ మిత్రులు



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

**వెల్దండ, మే 23 ప్రభాతవార్త:** మండల పరిధిలోని పోతేపల్లి గ్రామానికి చెందిన గోవర్ధన్ ఇటీవల అకాల మరణం చెందారు. కల్వకుర్తి జెడ్పీహెచ్ఎస్ 2003-2004లో గోవర్ధన్‌తో కలిసి చదువుకున్న మిత్రులు గురువారం పరామర్శించి రూ.17,500ల నగదుతో పాటు క్వింటాల్ బియ్యాన్ని కుటుంబ సభ్యులకు అందించారు. భవిష్యత్తులో కూడా తోటి మిత్రుడు కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని, అధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. కార్యక్రమంలో ఈదులపల్లి శ్రీను, చల్లమంద, తాండ్ర శ్రీను, శివ, ఖలీల్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## కన్నుల పండువగా కళ్యాణోత్సవం



**వెల్దండ, మే23 ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని భైరాపూర్ గ్రామంలో వెలిసిన స్వయంభూ శ్రీలక్ష్మి నర్సింహ్మా స్వామి కళ్యాణోత్సవం బుధవారం రాత్రి వేద పండితులు వేదమంత్రోచ్ఛరణల మధ్య కన్నుల పండువగా వైభవో పేతంగా నిర్వహించారు. కళ్యాణోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై కళ్యాణోత్సవాన్ని తిలకించారు. కళ్యాణోత్సవానికి విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.శుక్రవారం తెల్లవారుజామున రథోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో డాక్టర్ జగన్మోహన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ దార్లకుమార్, యాదయ్య, మాజీ ఉప సర్పంచ్ రమేష్‌గౌడ్, రవీందర్‌రెడ్డితో పాటు గ్రామస్తులు, భక్తులు తదితరులు ఉన్నారు.

## కుహన్ దేశభక్తి దేశానికి అత్యంత ప్రమాదకరం

- సామాజిక వేత్త హనీఫ్ అహమ్మద్



**గద్వాల్ ప్రతినిధి,మే 23, ప్రభాతవార్త:** కుహన్ దేశభక్తి దేశానికి ప్రమాదం అని, తెలంగాణ ఉద్యమ నేత, సామాజిక వేత్త, హనీఫ్ అహమ్మద్ మూలవాసులు కారని చారిత్రక పరిశోధనలు ఈ విషయాన్ని నిరూపించాయని సామాజిక వేత్త హనీఫ్ అహమ్మద్ అన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆర్యన్‌మూలాలు ఉన్న మనువాదులు ఈ దేశ మూల వాసులపై ఆధిపత్యం చెలాయిస్తున్నారన్నారు. దోపిడీ, అణచివేత, దౌర్జన్యం కొనసా గిస్తున్నారు. మరో బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్యుల ఆధిపత్యం కలిగిన హిందూ రాష్ట్రం తిరిగి స్థాపించాలని, మధ్యయుగాల నాటి బానిస వ్యవస్థను, మనిషిని మనిషిగా చూడని కరుడుగట్టిన కుల వ్యవస్థను ఈ దేశంలో అమలు చేయాలని నేడు ఆర్యన్ విష సంస్కృతి అభిలషిస్తున్నదన్నారు. ఈ భావన భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థకు, రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం అన్నారు. ఎందరో మహామహులు తమ మేధస్సును దారబోసి నిర్మించిన భారత లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర వ్యవస్థను సంఘం పరివార్ దొంగ దెబ్బ నుండి రక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది అన్నారు. దేశ సంపదను అంతాకేంద్ర ప్రభుత్వంప్రస్తుతం కార్పోరేట్ శక్తులకు అప్పగిస్తుంది. సిపోర్టులు, ఎయిర్‌పోర్టులు, రైల్వే, ఎల్ఐసీ, బ్యాంకింగ్, విద్య, వైద్యం, ఆరోగ్యం, రక్షణ తదితర అనేక రంగాలను ప్రైవేటు పరం చేసిందన్నారు. గాంధీ, నెహ్రూ , అంబేద్కర్ వంటి మహనీయులు తమ గొప్ప ఆలోచన విధానంతో ఈ దేశాన్ని ఎంతో సుసంపన్నం చేశారు. ఔనత్యాన్ని నిలబెట్టారు. ప్రజాస్వామ్యం, లౌకిక విలువలు పెంచారని తెలిపారు. సామరస్యతను కాపాడారు. కానీ నేడు ఆర్యన్ మనస్తత్వ వాదులు ఆధునిక మనువాదులుగా ఈ దేశ లౌకిక ప్రజా స్వామ్య పునాదులను మతోన్మాదపుగొడ్డలి వేటుతో తెగనరకాలని చూస్తున్నారు. ఈ పరిస్థితులలో దేశంలోని బుద్ధి జీవులు, మేధావులు పౌరసమాజం, యువత అత్యంత అప్రమత్తంగా ఆలోచించి ప్రపంచానికి ఒక వేగుచుక్కలా ఉన్నభారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందన్నారు.

## రైతులు కొనుగోలు కేంద్రాల వద్దకు ధాన్యాన్ని తీసుకుని రావాలి

**ఉప్పునుంతల,మే 23 ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల వరి రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకుని రావాలని రైతులకు తహసిల్దార్ శ్రీకాంత్ సూచించారు. గురువారం మండల పరిధిలోని మొల్గర, పెద్దాపూర్, ఉప్పునుంతల ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడూ ఇప్పటివరకు ఎనిమిది వందల ఎనభై మంది రైతుల నుండి 58.5 వేల క్వింటాళ్ల వరి ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు ఆయన వివరించారు. రైతులు తక్షణమే తమ ధాన్యాన్ని వరి కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకుని రావాలని ఆయన రైతులకు సూచించారు. మరో రెండు రోజుల్లో వరి కొనుగోలు పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు.ఈ తనిఖీలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఇంఛార్జి శోభ, రైతులు పాల్గొన్నారు.

# యువత లక్ష్యాన్ని నిర్ధేశించుకోవాలి

- తల్లిదండ్రుల ఆశయ సాధనకు కృషి చేయాలి
- క్రీడల్లో జిల్లా ఖ్యాతిని ప్రపంచానికి చాటండి
- ప్రతిక్షణాన్ని సద్వినియోగం చేసుకుని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలి
- తూడి ఇన్‌ఫ్రా జిల్లా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**పెద్దమందడి మే 23 ప్రభాతవార్త:** యువత లక్ష్యాన్ని ముందుగానే నిర్దేశించుకుని భవిష్యత్తులో ఉన్నతస్థాయికి చేరుకునే విధంగా కృషి చేయాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పిలుపునిచ్చారు గురువారం పెద్దమందడి మండలం మద్దిగట్ల గ్రామంలో ఎమ్మెల్యే తల్లిదండ్రులు తూడి మేఘారెడ్డి ఇన్‌ఫ్రా మేనేజింగ్ డైరెక్టర్ తూడి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ టౌర్నమెంట్‌ను ఎమ్మెల్యే మేఘారెడ్డి ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో యువత చెడు మారానికి స్వస్తి చెప్పి తల్లిదండ్రుల ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు సమయం ఎంతో విలువైనదని ప్రతిక్షణాన్ని సద్వినియోగం చేసుకుని భవిష్యత్తులో ఉన్నతస్థాయికి చేరుకోవాలని, క్రీడల్లో అత్యున్నతంగా రాణించి వనపర్తి నియోజకవర్గానికి, జిల్లాకు ప్రపంచస్థాయిలో పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు. క్రీడలతో పాటు యువత చదువులో కూడా ముందుండాలని, తల్లిదండ్రులను దైవంగా భావించాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తూడి మేఘారెడ్డి సాయిచరణ్‌రెడ్డి, డాక్టర్ పగిడాల శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ రఘు ప్రసాద్, మండల నాయకులు సత్యారెడ్డి, రాంచంద్రారెడ్డి, చెన్నకేశవులు,గౌని వెంకటేశ్వర్‌రెడ్డి,దామోదర్, మాజీ జడ్పిటీసీ వెంకటస్వామి, రాధాకృష్ణ, పుట్టమోని నారాయణ, రామకృష్ణారెడ్డి, నాగేష్ యాదవ్, చిన్న మందడి మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

- చిన్నారులకు అండగా ఉంటానన్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



ఆర్థిక సాయం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

**రేవల్లి మే23 ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో గాయపడి మృతి చెందిన వ్యక్తి ఈ విషయం తెలియని చిన్నారులు తండ్రి ఇక తిరిగి రాని లోకాలకు వెళ్ళాడని, ఆ ముగ్గురి చిన్నారుల ఆనందానికి దూరం చేసింది. దీనికి కారణం ఒక రోడ్డు ప్రమాదం ఈ హృదయ విదరక విషయం అందరి హృదయాలను కలిచివేసింది. ఈ సంఘటన వనపర్తి జిల్లా రేవల్లి మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో ఈ ఘటన చోటు చేసుకుంది గ్రామానికి చెందిన బోయ బొగ్గు బాల పీర్ (36) వ్యక్తి తన భార్య బాలిశ్వరి తో కలిసి ఈ నెల 19న మున్ననూర్ గ్రామంలో తన బంధువుల ఇంటికి శుభకార్యానికి వెళ్ళారు. తిరిగి తన సొంత గ్రామానికి బైక్ పై వస్తుండగా, కేశంపేట్ గ్రామం గేట్ బస్టాండ్ సమీపంలో రోడ్డు పై అదుపు తప్పి క్రింద పడి తీవ్రంగా గాయపడ్డాడు అతను అపస్మారక స్థితిలో ఉండగా కుటుంబ సభ్యులు మహబూబ్‌నగర్ ప్రైవేట్ ఆసుపత్రికి చికిత్స కోసం తరలించారు. అక్కడ నాలుగు రోజులుగా చికిత్స పొందుతూ బుధవారం సాయంత్రం మృతి చెందాడు. మృతుడు బాలపీర్ కి ముగ్గురు సంతానం వారిలో పెద్ద కూతురు శ్రీలేఖ (7), కుమారుడు శరత్ (5) చిన్న కూతురు నిహారిక(3) సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లలు ఉన్నారు. తీవ్ర గాయాలై తండ్రికి ఏమైందో తెలియని చిన్నారులు తండ్రి కోసం నిరీక్షిస్తున్నారు. తండ్రి మరణించిన విషయం తెలియని ఎం జరిగిందో తెలియక బిక్క మొహం వేసుకుని చూస్తున్న పిల్లల పరిస్థితిని చూసి చుట్టుపక్కల వారు కన్నీరు పెట్టుకున్నారు. ఇట్టి విషయం గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న కాంగ్రెస్ నాయకుడు స్థానిక ఉమ్మడి మండలాల ఇంచార్జ్ సత్యశీలా రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వాడల పర్వతాలు కలిసి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తో జరిగిన సంఘటన తెలిపి ఆ చిన్నారులకు తగు సహాయం చేయాలని కోరగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి వెంటనే స్పందించి 5000 ఆర్థికసాయం అందజేసి , ఈ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే పిల్లల పై చదువుల కోసం గురుకుల పాఠశాలలో చేర్పిస్తానని, అందుకు ఆ చిన్నారులకు అయ్యే ఖర్చులు కూడా భరిస్తామని చెప్పారు. ఇదే కాకుండా ప్రభుత్వం తరుపున ఇల్లు కట్టిస్తామని హామీ ఇచ్చారు కాగా హృదయ విదారక సంఘటన చూసి మనస్సు చలించి మానవతా దృక్పథంతో గ్రామ మాజీ సర్పంచులు భాస్కర్ రావు,సునీల్ కుమార్ ఆధ్వర్యంలో యూత్ సుమారు 30వేల వరకు ఆ చిన్నారులకు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ చిన్నారులకు అండగా శేఖర్ రావు, నిరంజన్,ఎల్ల స్వామి, శాంతయ్య, ప్రేమయ్య, కృష్ణరావు, బొజ్జలయ్య, బోయభాస్కర్, విజయ వర్ధన్ గ్రామస్తులు నిలిచారు.

## 24న పాలిసెట్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**గద్వాల్ ప్రతినిధి,మే23,ప్రభాతవార్త:** ఈనెల 24 వ తేదిన నిర్వహిస్తున్న పాలిసెట్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ప్రభుత్వ పాలీటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ టి.రామ్మోహన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు .శుక్రవారం ఉదయం 11.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు పరీక్ష కొనసాగుతుందని అన్నారు .విద్యార్థులు ఉదయం10.00 గంటల లోగా తమకు కేటాయించిన కేంద్రాలకు చేరుకోవాలన్నారు 11:00గంటల దాటిన తర్వాత ఒక్క నిమిషం ఆలస్యమైన అనుమతి ఉండదని స్పష్టం చేసారు. ముఖ్యంగా విద్యార్థులు హెచ్.బి పెన్సిల్,రబ్బర్, షార్ప్‌నర్,పెన్, హాల్ టికెట్ వెంట తెచ్చుకోవాలన్నారు.ఏవైనా వివరాలు కావలసిన వారు 6301529448 ఎన్.శ్రీనివాసులుని సంప్రదించలన్నారు. గద్వాల్ కేంద్రంలోని బాలికలు ఉన్నత పాఠశాలలో హాల్ టికెట్ నంబర్ 4404001 నుండి 4404400 వరకు బాలికల జూనియర్ కళాశాలలో 4403001 నుండి 4403280వరకు,గోనుపాడు పాలిటెక్నిక్ కళాశాలలో 4401001 నుండి4401250 వరకు,ఎం.ఎ.ఎల్.డి ప్రభత్వకళాశాలలో 4402001 నుండి 4402700 వరకు నెంబర్లను కేటాయించినట్లు తెలిపారు.

## ఉర్సు మహోత్సవ కార్యక్రమానికి రావాలి



ఎమ్మెల్యేకి ఆహ్వాన పత్రికను అందజేస్తున్న కమిటీ సభ్యులు

**అలంపూర్ మే 23 ప్రభాతవార్త:** అలంపూర్ పట్టణంలో ఈ నెల 30 నుండి జూన్ 1వ తేది వరకు ప్రతి ఏటా నిర్వహించే హజ్రత్ శాలి పహిల్వాన్ దర్గా ఉర్సు మహోత్సవ కార్యక్రమానికి హాజరు కావాలని ఎమ్మెల్యే విజేయుడు, ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి ని కమిటీ సభ్యులు కోరారు. గురువారం కర్నూల్ పట్టణంలోని ఎమ్మెల్సీ కార్యాలయంలో ఎమ్మెల్యే విజేయుడుని కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందించారు. ఈ కార్యక్రమంలో హరనాథ్ రెడ్డి,అలంపూర్ దర్గ డెవలప్‌మెంట్ కమిటీ చైర్మన్ హజ్రత్ షాహ్ అహ్మద్,ఒవైస్ బియబాని రిఫాయిఆల్ ఖాద్రి ప్రెసిడెంట్ ఖాజరుక్మద్దిన్, వైస్ ప్రెసిడెంట్ షఫీ, జనరల్ సెక్రెటరీ ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో ఏదైనా సాధ్యం



**అలంపూర్ మే 23 ప్రభాతవార్త:** క్రీడలతో దేశ ఖ్యాతి దాటడంతో పాటు ఏదైనా సాధించగలమనే మనోధైర్యం ఉంటుందని గద్వాల జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి డా.బి.యస్.ఆనంద్ అన్నారు. గురువారం మానవపాడు మండల కేంద్రంలో వాలీబాల్ సమ్మర్ క్యాంపు శిబిరాన్ని జిల్లా అధికారులు, వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు విజిట్ చేశారు. సమ్మర్ క్యాంపు చాలా అద్భుతంగా ఉందని చాలా మంది విద్యార్థులు వాలీబాల్ క్రీడను నేర్చుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వాలీబాల్ సీనియర్ క్రీడాకారులు రఘు రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి,కిశోర్,నాగేంద్ర, టీచర్ సురేష్, చంద్రన్న, అందిరి చెట్టు రాముడు, జగ్గుల శ్రీను, రాము, రాంబాబు, తదితరులు ఉన్నారు.

# బాల్య వివాహాలు, మహిళా రక్షణపై అవగాహన కార్యకమ్రం



అంబేద్కర్ చౌరస్తాలో ప్రజలను అవగాహన చేస్తున్న ఎస్ఐ అంజద్

**వనపర్తి ప్రతినిధి మే23 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా ఎహెచ్‌టియు మానవ అక్రమ రవాణా నిరోధక విభాగము వనపర్తి టౌన్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో ఎస్పీ రక్షిత కె మూర్తి, ఆదేశానుసారం ఈవ్‌టీజింగ్ గురించి, మహిళలపై చిన్నారులపై జరుగు నేరాలు, మూఢనమ్మకాలు, బాల్య వివా హాలు, మహిళ రక్షణ, సైబర్ నేరాలు మొదలగు విషయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎహెచ్‌టియు ఇంచార్జి ఎస్ఐ అంజద్ మాట్లాడుతూ షీటీం అంటే ఏమిటి? ఇది ఎలా పని చేస్తుంది? షిటీం ను ఎలా సంప్రదించాలి, యుటీజింగ్, హ్యూమన్ ట్రాఫిక్ కింగ్, ఉమెన్ హెల్ప్ డెస్కులు , ఎమర్జెన్సీ రెస్పాన్స్ సపోర్టు సిస్టం, బాల్య వివాహాలు బాల కార్మికులు సరిహద్దు కార్మికులు ఇంటర్నెట్ భద్రత మా చేతుల్లో ఉంది. మీ సమాచారాన్ని రక్షించండి. సైబర్ స్టాకర్లు పిల్లల సైబర్ భద్రతను ఎలా ట్రాప్ చేస్తున్నారో మీ వ్యక్తిగత సమాచారాన్ని షేర్ చేయవద్దు. సోషల్ మీడియాను ఉపయోగిస్తున్నప్పుడు తీసుకోవలసిన రక్షణ భద్రత కొలతల గురించి చిన్న పిల్లలను వెట్టిచాకిరి నుండి బయటపడేసి వారి బాల్యాన్ని అందమైన జీవితంగా మలుచుకోవడానికి బాటలు వేయాలని తెలిపారు. అదే విధంగా ఎవరైనా బాలల చేత పనులు చేయిస్తే వారు బాల కార్మిక చట్టం కింద శిక్షార్హులు అవుతారని, 14 సంవత్సరాలలోపు బాలబాలికలను పనిలో పెట్టుకోకూడదని, అదే విధంగా గృహాల నందు పిల్లలను ఇంటి పని చేయడానికి పెట్టుకున్నా వారు కూడా ఈ చట్టం కింద శిక్షార్హులు అవుతారని, బాలలు ఎవరైనా తమ ప్రాంతాల్లో పనిచేస్తున్నట్లు తెలిస్తే 1098కి సమాచారం అందించాలని తెలిపారు. ఎలాంటి ఆపద సమయంలో అయిన డయల్ 100 కి కాల్ చేసి పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని అన్నారు. మహిళలు చిన్న పిల్లల రక్షణ విషయంలో జిల్లా పోలీసు శాఖ పటిష్టమైన చర్యలు చేపట్టడం జరిగిందని తెలియజేశారు. మానవ అక్రమ రవాణాను నిర్మూలించడానికి యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఎహెచ్‌టియు ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఆకతాయాలు వలన మహిళలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే మహిళ హెల్ప్ లైన్ 1091/181, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098/112, సైబర్ క్రైమ్ 1930 నెంబర్లకు ఫోన్ చేసి కానీ, వాట్సప్ ద్వారా కానీ ఫిర్యాదులు చేయవచ్చు. ఫిర్యాదును అందుకున్న వెంటనే ఎహెచ్‌టియు పోలీసులు బాధిత మహి ళలకు అండగా నిలుస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో షీటీం హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ కానిస్టేబుల్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద బాధితుడిని పరామర్శించిన ఎమ్మెల్యే



**వనపర్తి ప్రతినిధి మే23 ప్రభాతవార్త:** పెద్దమందడి మండల కేంద్రానికి చెందిన జంగం ఆంజనేయులు రోడ్డు ప్రమాదంలో గాయపడి వనపర్తి లోని సుధా నర్సింగ్ హోమ్‌లో చికిత్స పొందుతున్నాడు గ్రామ సర్పంచ్ వెంకటస్వామి ద్వారా విషయం తెలుసుకున్న వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి గురువారం సుధా నర్సింగ్ హోమ్ ఆస్పత్రికి వెళ్లి బాధితు డిని పరామర్శించారు ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకు న్నారు. కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు పగిడాల శ్రీనవాస్ రెడ్డి గ్రామసర్పంచ్ వెంకటస్వామి నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## ప్రతి పంటకూ ఫసల్ భీమా

(మొదటి పేజీ తరువాయి)

అనుభవాలు, సూచనలు అందజేయాలని అన్నారు. రాష్ట్రస్థాయిలో వ్యవసాయశాఖ, ప్రభుత్వం ఫీడ్‌బ్యాక్ ఆధారంగా మరింత సమర్థంగా అమలుకు మార్గదర్శకాలు రూపొందిస్తుందని అన్నారు. పంట నష్టం గ్రామాల వారిగా పంటల వివరాలను వ్యవసాయ అధికారులు జాగ్రత్తగా నమోదు చేయాలని పేర్కొన్నారు. ఫసల్ భీమాయోజన పథకం రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. పంటలకు నష్టం జరిగినప్పుడు దీనిద్వారా పరిహారం అందుతుందని పేర్కొన్నారు. రైతులు భీమా చెల్లించే అవసరం లేదని, ప్రీమియాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెల్లిస్తాయని వివరించారు. అధికారులు వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి రైతులు ఆర్థిక అభివృద్ధి చెందేలా కృషి చేయాలని పేర్కొన్నారు. ఫసల్ భీమా పథకంలో మార్గదర్శకాల మేరకు గ్రామం, మండల యూనిట్‌గా పరిగణిస్తారని చెప్పారు. పంట దిగుబడి ఆధారంగా వాతావరణ పరిస్థితుల అనుగుణంగా భీమా నిర్ణయిస్తారని తెలిపారు. వ్యవసాయ అధికారులు రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సూచనలు అందజేయాలని అన్నారు. మహబూబ్‌నగర్ రైతు శిక్షణా కేంద్రం వ్యవసాయ అధికారి, మాస్టర్ ట్రైనర్ కృపాకర్‌రెడ్డి, ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజనపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కలిగించారు. ఈ పథకం ప్రతి పంట వేసిన ప్రతి రైతుకు కవరేజీ ఉండే విధంగా నోటిపై చేసిన పంటలు ఏరియాకు వర్తింపజేయడం, రైతు ప్రీమియం ప్రభుత్వం చెల్లించడం, టెక్నాలజీ బేస్ ఆధారంగా అమలు చేయ నున్నట్లు తెలిపారు. వ్యవసాయ శాఖ కమిషనర్ కార్యాలయం నుంచి వచ్చిన పరిశీలకులు జెడి శైలజ ఫసల్ భీమా యోజన పథకంపై అవగాహన కార్యక్రమం రాష్ట్రంలో ఉమ్మడి జిల్లాలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఫసల్ భీమా యోజనపై సమర్థవంతంగా అమలుకు ఈ అవగాహన కార్యక్రమంలో అధికారులు, రైతులు, శాస్త్రవేత్తల నుండి సూచనలు, సలహాలు తీసుకోవడంజరుగుతుందని అన్నారు. సమావేశంలో రాష్ట్ర వ్యవసాయశాఖ కార్యాలయంఏడిశ్రీదేవి, మహబూబ్‌నగర్ జిల్లా వ్యవసా యశాఖ అధికారి వెంకటేశ్వర్లు, ఉమ్మడి జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారులు, వ్యవసాయఉద్యానశాఖఅధికారులు, రైతులు, కెవికె శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

## కరెంట్ తీసి..గొంతు కోసి..

### బీఆర్ఎస్ కార్యకర్త దారుణ హత్య

**చిన్నంబావి,మే 23 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గం, చిన్నంబావి మండల పరిధిలోని లక్ష్మీపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ కార్యకర్త బొడ్డు శ్రీధర్‌రెడ్డి (54) దారుణహత్యకు గురయ్యారు. బుధవారం గ్రామంలో తన ఇంటి పక్కన ఉన్న కల్లందొడ్డిలో మంచంపై నిద్రిస్తున్న శ్రీధర్‌రెడ్డిని గుర్తు తెలియని కొందరు వ్యక్తులు కరెంటు కట్‌చేసి శ్రీధర్‌రెడ్డిని మారణాయుధాలతో గొంతుకోసి హత్య చేశారు. బొడ్డు శేఖర్‌రెడ్డికి హత్యకు గురైన శ్రీధర్‌రెడ్డి మొదటి సంతానం అవివాహితుడు కావడం గమనార్హం. కుటుంబంలో పెద్ద కుమారుడైన శ్రీధర్‌రెడ్డి వ్యవసాయం చేస్తూ గ్రామంలో నివసిస్తున్నాడు. ఇటీవల మిరప పంట పండించినఆయన కల్లం దొడ్డిలోనే రాత్రి సమయంలో నివసించేవాడు. రోజులాగానే బుధవారం రాత్రి కూడా అక్కడే నిద్రించడం జరిగింది. ఒక్కడే ఉన్నాడని తెలుసుకున్న గుర్తు తెలియని వ్యక్తులు ఆయనను దారుణంగా హత్య చేశారు. మృతుడు మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డికి సమీప బంధువు కావడంతో గ్రామంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కాగా ఎలాంటి వివాదాస్పద వ్యక్తి కాకపోవడంతో గ్రామంలో అభిమానులు, ప్రజలు కన్నీటి పర్యంతమయ్యారు. ఈ సంఘటనపై వనపర్తి డీఎస్పీ, సిఐ వివిధ పోలీస్ స్టేషన్ల ఆధ్వర్యంలో విచారణ కొనసాగుతోంది. మృతదేహాన్ని వనపర్తి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. అనంతరం బంధువులకు మృతదేహాన్ని అప్పగించారు.

## ఇది ముమ్మాటికీ రాజకీయ హత్యే..

(మొదటి పేజీ తరువాయి)

మంచి పేరొందిన వ్యక్తి ఎలాంటి ఇతర కారణాలు లేవని, తన రాజకీయ ఎదుగుదల గిట్టని కొందరు వ్యక్తులు రాష్ట్ర కేబినెట్ మంత్రి జూపల్లి ప్రోద్బలంతోనే హత్య చేశారని, శ్రీధర్‌రెడ్డి హత్యపై సిబిఐవిచారణ చేపట్టి సంబంధిత రాష్ట్రమంత్రి జూపల్లి కృష్ణారావును బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికలుజరిగిన ప్రతిసారిఇలాంటి సంఘటనలుజరుగుతూనే ఉన్నాయని వాటిని కట్టడి చేయాలని పోలీసులకు విజ్ఞప్తి చేశారు. ఇటీవల రాష్ట్ర డిజిపినికలిసి నియోజకవర్గంలోజరిగే సంఘటనలను వివరించా మని, అంతలోనే శ్రీధర్‌రెడ్డినిహత్య చేయడంచాలాబాధాకరమని అన్నారు. హత్యకుపాల్పడిన ఎంతటి వారినైనా చట్ట ప్రకారం శిక్షించాలని డిమాండ్ చేశారు.

## తూడుకుర్తిలో చిరుత సంచారం

**-భయాందోళనలో గ్రామస్తులు**

**-అప్రమత్తంగా ఉండాలని అటవీ శాఖ అధికారుల సూచన...**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 23 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా తూడుకుర్తి గ్రామంలో చిరుత సంచారంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. బుధవారం సాయంత్రం తూడుకుర్తి, సర్కార్ పేట గ్రామాల ప్రజలు పొలాలకు వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో జింకలను తరుముతూ పులి కనిపించిందని ఫారెస్ట్ అధికారులకు సమాచారమిచ్చారు. ఫారెస్ట్ అధికారులు అక్కడికి చేరుకొని గంగారం అటవీ ప్రాంతంలో సోలార్ బోర్ల వద్దకు జింకల గుంపులు ఎక్కువగా వస్తుంటాయని, ఆ జింకల కోసం నాలుగు చిరుత పులులు సంచరిస్తున్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. తూడుకుర్తి పరిసర ప్రాంతాల్లో ప్రజలు ఒంటరిగా వెళ్లకూడదని, ప్రజలు అప్రమత్తగా ఉండాలని అటవీ శాఖ అధికారులు సూచించారు.

## ఎస్టీ విద్యార్థుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

**మహబూబ్‌నగర్ బ్యూరో,మే23 ప్రభాతవార్త:** 2024,25 విద్యా సంవత్సరం తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలు, కాలేజీ ఆఫ్ ఎక్స్‌లెన్స్ (బాలుర),కాలేజీ ఆఫ్ఎక్స్‌లెన్స్ (బాలికలు), హయ త్‌నగర్, హైదరాబాద్‌లో ఎంపిసి, బైపిసి, సిఇసి, హెచ్ఇసి గ్రూపులలో ప్రవేశం కొరకు పివిటిజి విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐటిడిఏ మన్ననూరు, నాగర్‌కర్నూల్ ప్రాజెక్టు అధికార రోహిత్ గోపిడి ఒక ప్రకటనలో తెలిపారు. 2022,23, 2023,24వ విద్యా సంవత్సరంలో 10వ తరగతి ఉత్తీర్ణులైన ఎస్టీ ఆదివాసి తెగలకు చెందిన (చెంచు, కొలం, తోటి, కొలవార్/ మన్నెవార్,కొండరెడ్డి) కులాల విద్యార్థులు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన వారు ప్రిన్సిపల్ టిజిటిడబ్ల్యుయుఆర్‌జెసి (పివిటిజి, బి) మన్ననూర్, నాగర్‌కర్నూల్ జిల్లా నుండి ఈనెల 24 తేదీ నుండి 31 వరకు దరఖాస్తు ఫారంను పొందవచ్చని తెలిపారు. పూర్తి చేసిన దరఖాస్తు ఫారాలను జిరాక్స్ ప్రతులను జతపరిచి ఈనెల 31వ తేదీ సాయంత్రం 4 గం,లలోగా ప్రిన్సిపల్ టిజిటిడబ్ల్యుయుఆర్‌జెసి (పివిటిజి బాలుర) మన్ననూర్, నాగర్‌కర్నూల్ జిల్లాకు సమర్పించాలని ఆయన తెలిపారు. ఇతర వివరాలకు 9963759850,9440398993,9441551341,9490957314లలో సంప్రదించాలని ఎంపికైన విద్యార్థులకు ఉచిత వసతి, భోజనము నోటు పుస్తకాలు, బెడ్స్, దుస్తులు మొదలగు సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని ఆయన ఈ ప్రకటనలో తెలిపారు.

## నిజాయితీని చాటుకున్న ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్

**-పొగొట్టుకున్న బంగారాన్ని బాధితులకు అప్పగించిన డిపో మేనేజర్ సుభాషిని**



**కల్వకుర్తిటౌన్, మే 23 ప్రభాతవార్త:** బస్సులో పొగొట్టుకున్న 6 తులాల బంగారాన్ని తిరిగి ప్రయాణీకులకు అందించి తమ నిజాయితీని కల్వకుర్తి డిపోకు ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్లు చాటుకున్నారు. ఈ సందర్భంగా డిపో మేనే జర్ సుభాషిని మాట్లాడుతూ కొత్తకోటకు చెందిన ప్రయాణీకురాలు ఫాతిమా తన భర్త మొహమ్మద్ ఈసాతో కలిసి ఈ నెల 22న కల్వకుర్తి డిపోకు చెందిన బస్సులో జడ్చర్లలో బస్సు ఎక్కి బంగారం ఉన్న బ్యాగును హడావిడిలో మరిచిపోయి బస్సు దిగి వెళ్లిపోయారు. అట్టి బ్యాగును డ్యూటీలో ఉన్న డ్రైవర్ కృష్ణ,కండక్టర్ ఫర్జానాలు డిపోలో విషయాన్ని సూచించి అందించారు. విషయం తెలుసుకున్న బాధితులు గురువారం డిపోకు చేరుకొ ని పోగుట్టుకున్న బ్యాగ్ వివరాలను సరిగ్గా తెలియజేయడంతో వారి బ్యాగు అని నిర్ధారించుకొని డిపో మేనేజర్ ప్రయాణీకురాలికి అందించారు. నిజా యితీగా బ్యాగును అందించిన డ్రైవర్ కృష్ణతో పాటు కండక్టర్ ఫర్జానాను డిపో మేనేజర్ సుభాషినితో పాటు పలువురు అభినందించారు.

# బ్లాక్‌లిస్టు కాంట్రాక్టర్‌కే మళ్లీ పనులు అప్పగింత

- విద్యుత్ దిమ్మెలు నిర్మించకుండానే బిల్లులు
- రైతుల నుంచి ముక్కు పిండి వసూలు
- మేము రాసిందే లెక్క.... చేసిందే బిల్లు
- విద్యుత్ శాఖలో ఎస్ఈ, డీఈఈ ఇష్టారాజ్యం





**మహబూబ్‌నగర్ బ్యూరో,మే 23 ప్రభాతవార్త:** విద్యుత్ శాఖలో కొందరు అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. తాము రాసిందే లెక్క, చేసిందే బిల్లు అనే తరహాలో చేతివాటం ప్రదర్శిస్తున్నట్లు తెలిసింది. జడ్చర్ల డివిజన్‌లో అవినీతికి కేరాఫ్‌గా మారుతున్నది. గతం లోనూ డీఈఈ అవినీతిపై పలు కథనాలు ప్రచురించదంతో అప్పట్లో జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్‌గా పనిచేసిన ప్రభాకర్ విచారణ చేపట్టి చర్యలు తీసుకున్నారు. భూత్పూర్ మండలం వెల్కిచర్ల రైతుల తో కాంట్రాక్టర్ వెంకటమ్మ డబ్బులు తీసుకొని విద్యుత్ దిమ్మెలు నిర్మిం చకుండానే బిల్లులు స్వాహా చేశారని బాధితులతో విచారించి పనులు ఆపాలని ఆర్డర్ ఇచ్చి ఉన్నతాధికారులకు నివేదిక కూడా పంపారు. అప్పట్లో కాంట్రాక్టర్ వెంకటమ్మ తీసుకున్న పనులను రద్దు చేయాలని డివిజనల్ ఇంజనీర్ కృష్ణమూర్తికి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ విషయంపై డిపీఈ సుబ్బారావు, టిఎస్ఎస్ పిడిసిఎల్‌సిఐ విజిలెన్స్ అధికారులు విచారించి ఉన్నతాధికారులకు నివేదిక పంపారు. ఇదిలా ఉండగా ప్రస్తుతం సూపరింటెండెంట్ ఇంజనీర్‌గా పని చేస్తున్న వెంకట రమేష్ అవినీతిదారులకు యధావిధిగా పనులు అప్పగించారు. ఐదు నెలల పాటు జడ్చర్ల డీఈఈ కృష్ణమూర్తి పనులను ఇతర కాంట్రాక్టర్లకు అప్పగించకుండా పెండింగ్‌లో ఉంచి, ఇటీవలే బ్లాక్ లిస్టులో పెట్టిన పనులతో పాటు కొన్ని కొత్త పనులను కూడా వెంకటమ్మకే అప్పగించడంపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అందుకే కొత్తగా మంజూరు చేసిన పనులకు స్థానిక మండల ఇంజనీర్, అడిషనల్ డిప్యూటి ఇంజనీర్ ఎస్టిమేట్ వేసి నివేదిక పంపిన తర్వాతే కొత్త పనులు చేయాల్సి ఉంటుంది. డిఈఈ నామినేషన్ పద్ధతిలో కాంట్రాక్టర్‌కు పనులు అప్పగించాలని నిబందనలు కూడా ఉన్నాయి. ఇలాంటి పనులకు నిబంధనలు తమకు పట్టవంటూ ఎస్ఈ అండతో డీఈఈ రెండు పనులు ఒకే జాబితాలో చేర్చి ఎస్ఈ కార్యాలయంలో లెవల్ అగ్రిమెంట్ నివేదిక తయారు చేసి పంపడంతో మహబూబ్‌నగర్ ఎస్ఈ కార్యాల యంలో అగ్రిమెంట్లు ఒప్పందాలు జరిగినట్లు సమా చారం. అవినీతి కాంట్రాక్టర్ గత రెండు నెలల క్రితం భూత్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన రాజీవ్ స్వగృహ కాంట్రాక్టు పనులు వెంకటమ్మ కాంట్రాక్టర్‌కు అప్పగించారు. కండక్టర్ వైరుచోరీ జరిగిం దని పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐ ఆర్ కాపీ నమోదు చేయించి, 12 కి.మీ. కండక్టర్ వైరు దొంగలు ఎత్తు కెళ్లారని చూయించి, విద్యుత్ శాఖకు చెందిన సుమారు ఆరు లక్షల విలువ గల కండక్టర్‌ను మళ్లీ ఆ శాఖ ఎస్ఈ అందించడం గమనార్హం.

**విద్యుత్ దిమ్మెల బిల్లులు గోల్‌మాల్:** జడ్చర్ల డివిజన్‌లోని భూత్పూర్ మండలానికి చెందిన రైతులకు 2023,24 సంవత్సరానికి దాదాపు 500 వరకు వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు మంజూరయ్యాయి. వీటిలో చాలావరకు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ దిమ్మెను రైతులే నిర్మించుకున్నారు. ఒక్కో దిమ్మెకు రూ. 13500 చొప్పున 500 ల విద్యుత్ దిమ్మెలకు రూ. 13,5000 డీఈఈ కృష్ణమూర్తి బిల్లులపై సంతకాలు కూడా చేసినట్లు తెలిసింది. రైతులు నిర్మించిన విద్యుత్ దిమ్మెలకు కాంట్రాక్టర్ బిల్లుల నుండి తొలగించాల్సింది పోయి డిఈఈ బిల్లు రికార్డు చేయడంతో రూ.50 లక్షల నిధులు స్వాహా చేసినట్లు సమాచారం. నిబంధనల ప్రకారం రైతుల వద్ద కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్ 24 గంటల్లో విద్యుత్ శాఖ అధికారులు తమ పరిధిలోని మరమ్మతులు చేయాల్సి ఉంటుంది. కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లను మరమ్మతుల కేంద్రానికి తరలించి రైతులకు ట్రాన్స్‌పోర్టు కింద రూ. 1000 నగదు చెల్లించాల్సి ఉంటుంది. ఈ నిధులను ఎస్‌పిఎం సెంటర్ కాంట్రాక్టర్, డీఈఈ నెల నెలా వసూలు చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. లైసెన్స్ బ్లాక్ లిస్టులో పెట్టిన కాంట్రాక్టర్‌కు మళ్లీ పనులు ఎలా కేటాయిస్తారని డిఈ కృష్ణమూర్తిని వివరణ కోరగా ఎస్ఈ ఆదేశాల మేరకు కేటాయించినట్లు తెలిపారు. ఇదే విషయమై ఎస్ఈ ని వివరణ కోరగా శాఖ నిబంధనల మేరకు ఆమెకు పనులు కేటాయించినట్లు పేర్కొన్నారు.

# ఆర్థికంగా రాణించాలి

**● స్వయం ఉపాధి శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి : మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ రవినాయక్**



స్టాల్‌ను సందర్శిస్తున్న కలెక్టర్ రవినాయక్

**మహబూబ్‌నగర్ బ్యూరో,మే23 ప్రభాతవార్త:** స్టేట్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ ద్వారా నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమాలు నిరుద్యోత యువతీ, యువకులకు ఆర్థికంగా స్వయం ఉపాధి కల్పనకు ఉపయోగపడతాయని జిల్లాకలెక్టర్ జి. రవినాయక్ అన్నారు. గురువారం స్టేట్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థను జిల్లా కలెక్టర్ సందర్శించి శిక్షణా కార్యక్రమాల గురించి తెలు సుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల రోజుల పాటు నిర్వహించే టైలరింగ్, బ్యూటీషియన్, మగ్గం కోర్సులలో శిక్షణ పొందుతున్న యువతీ, యువకులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రవేట్ రంగంలో, కొత్తగా బిజినెస్ ప్రారంభించాలన్నా నైపుణ్యం అవసరం అన్నారు. స్టేట్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ద్వారా శిక్షణ పొందినవారు ఇతరులకు శిక్షణ అందించడమే కాక ఆర్థికంగా కుటుంబానికి తోడ్పాటునందించే అవకాశం ఉందని అన్నారు. వివిధ కోర్సుల్లో శిక్షణ పొందిన వారికి బ్యాంక్ ద్వారా ఆర్థిక తోడ్పాటు అందించేందుకు తన వంతు సహాయం చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో స్టేట్ బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ డైరెక్టర్ జి.శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



హాజరైన శిక్షణ పొందుతున్న యువత

# తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలి

**లింగాల,మే 23 ప్రభాతవార్త:** గ్రామాల్లో త్రాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ ఆంజనేయులు అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపిడిఓ ఆంజనేయులు మాట్లాడుతూ సెగ్రిగ్రేషన్ షెడ్డులో ఎరువుల తయారీ, క్రిమిటోరియం, పల్లె ప్రకృతివనం పరిశుభ్రంగా ఉంచాలని, నర్సరీల నిర్వహణ చేపట్టాలని సూచించారు. ఉపాధి పనుల్లో లేబర్ సంఖ్యను పెంచాలని ఉపాధి సిబ్బందికి సూచించారు. గ్రామ పంచాయతీ అవార్డులకు సంబంధించి టీముల వారిగా కేటాయించిన వాటిని సిద్ధం చేసుకోవాలన్నిరు. ప్రతి గ్రామ పంచాయతీలో శానిటేషన్ పనులు చేసిఫొటోలు తీసి పంపాలన్నారు. ఎస్ఎంఎస్ యాప్‌లో హాజరు తప్పనిసరిగా నమోదు చేయాలని కోరారు. గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి పనులకు సంబంధించి మస్టర్లపై పంచాయతీ కార్యదర్శులు సంతకాలు చేయాలన్నారు. మొక్కలకు తప్పనిసరిగా ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసి మొక్కలకు నీరందించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిఓ కర్ణ, ఏపిఓ హిమాం అలీ, పంచాయతీ కార్యదర్శులు టిఎలు, ఎఫ్ఎలు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

## బుద్ధుని బోధనలు శాంతికి చిహ్నాలు

**-ఉమ్మడి రాష్ట్ర పట్వారీల సంఘం మాజీ అధ్యక్షుడు ప్రసాద్‌రావు**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 23 ప్రభాతవార్త:** శాంతికుముకుడు విశ్వమానవాళి, ఆదర్శనీయుడు బుద్ధుని బోధనలు శాంతికి చిహ్నాలని, ఆయన చిరస్మరణీయుడని ఉమ్మడి రాష్ట్ర పట్వారీల సంఘం మాజీ అధ్యక్షులు పెంటమరాజు ప్రసాద్‌రావు అన్నారు. గురువారం నాగర్‌కర్నూల్ మండలం వనపట్ల గ్రామ పంచాయతీలో బుద్ధగీత కావ్య వాల్ పోస్టర్లు ఆవిష్కరణ చేశారు. బుద్ధ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రసాద్ రావు మాట్లాడుతూ బుద్ధుడు గొప్ప సంఘసంస్కర్తని, సంఘం ద్వారానే ప్రేమ సమానత్వం మనిషిని మనిషిగా చూడటం అందరిని గౌరవించడం లాంటి తత్వబోధనలు చేశారన్నారు. విశ్వమానవాళికి స్ఫూర్తిదాయకమని, ఎన్నో దేశాల్లో ఆయన బోధనలను ఆచరిస్తున్నారు. ఈ గ్రామానికి చెందిన కవి వనపట్ల సుబ్బయ్య మహాసంకల్పంతో తన స్వంత కృషితో రచనలు చేస్తూ ఈ గ్రామానికి రెండు రాష్ట్రాల్లో పేరు ప్రఖ్యాతలు తెచ్చి పెట్టారని కొనియాడారు. ఈ సందర్భంగా కవి వనపట్ల సుబ్బయ్యను సింగిల్‌విండో చైర్మన్ బండారు శ్రీనివాస్‌రెడ్డి సన్మానించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు కొండకింది మన్యప్‌రెడ్డి,దొడ్లరాజవర్ధన్‌రెడ్డి, శ్రీనివాసులు, రాములు, సుదర్శన్, మోహన్, వహిద్‌ఖాన్, కాశన్న, ముచ్చర్ల దినకర్, శ్రీను తదితరులు ఉన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ సీతారామారావు**

**కల్వకుర్తి, మే 23 ప్రభాతవార్త:** ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాల్లో రైతులు వరి ధాన్యాన్ని విక్రయించుకోవాలని, కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ సీతారామారావు సూచించారు. చారకొండ మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘం, జూపల్లి గ్రామంలోని రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను పౌర సరఫరాల శాఖ అధికారి స్వామికుమార్, తహసీల్దార్ కేసీ ప్రమీలతో కలిసి గురువారం వరి కొనుగోలు కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ సీతారామారావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆరు కాలం కష్టపడి పండించిన పంటలను దళారులకు విక్రయించవద్దని, ప్రభుత్వం వరి కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలన్నారు. వరిలో అధికంగా తేమ తాలు, తేమ శాతం లేకుండా ఆరబెట్టాలన్నారు. ఈ అవకాశాన్ని వరి రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ మొహమ్మద్ నబీ, ప్యాక్స్ సీఈఓ వెంకటయ్య, భీమయ్య యాదయ్య తదితరులు ఉన్నారు.

## భవన నిర్మాణ కార్మికుడు మృతి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 23 ప్రభాతవార్త:** అయిదు అంతస్తుల భవనంపై పని చేస్తున్న భవన నిర్మాణ కార్మికుడు ప్రమాదవశాత్తు కాలు జారి కింద పడి మృతి చెందిన సంఘటన నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డులో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు బుధవారం నాగర్‌కర్నూల్ మున్సిపాలిటి పరిధిలోని ఎండబెట్ల గ్రామానికి చెందిన వడ్డే మల్లేష్ (42) తాపీ మేస్త్రీగా, భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేస్తున్నాడు. బుధవారం నాగర్‌కర్నూల్ హౌసింగ్ బోర్డు వెంకటేశ్వరస్వామి ఆలయం ప్రక్కన నిర్మిస్తున్న ఐదో అంతస్తు మీద పిల్లర్లకు గోనె సంచులను ఏర్పాటు చేస్తుండగా ప్రమాదవశాత్తు కాలు జారి 4వ అంతస్తు మెట్లపై పడ్డాడు. విషయం గమనించన ఇంటి యజమానులు, తోటి కూలీలు జిల్లా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తీసుకెళ్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నాడు.

## బావిలో గుర్తు తెలియని మహిళ శవం లభ్యం

**లింగాల,మే 23 ప్రభాతవార్త :** మండలంలోని అంబట్‌పల్లి గ్రామానికి చెందిన పార్వతమ్మ (42)ను 20 ఏండ్ల క్రితం రేవల్లి గ్రామానికి చెందిన ఆనంద్‌కు ఇచ్చి వివాహం చేశారు. ఈమెకు పిల్లలు పుట్టకపోవడంతో ఆనంద్ మరో మహిళను వివాహం చేసుకున్నారు. ఐదేండ్ల ఆనంద్ అనారోగ్యంతో మరణించడంతో, ఇద్దరు భార్యల మధ్య ఆస్తుల గొడవలు మొదలయ్యాయి. ఆనంద్ రెండవ భార్యతో గొడవపడి ఈనెల 4న స్వగ్రామమైన అంబట్‌పల్లికి చేరుకున్నది. కాగా తన అన్నతో తన సవతి తరచుగా గొడవ పెడుతుందని, నకు ఉండడానికి ఇల్లు కట్టించమని కోరింది. అన్న కొంత సమయం పడుతుందని చెప్పడంతో గొడవ పడి ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. ఈక్రమంలో గురువారం మధ్యాహ్నం సమయంలో బావిలో శవమై తేలడంతో గ్రామస్తులు అనకుఉ సమాచారం ఇచ్చారు. మృతురాలు అన్న ఫిర్యాదు మేరకు సంఘటన స్థలానికి చేరుకుని పంచనామా నిర్వహించి, పోస్టుమార్టం నిమిత్తం అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై జగన్‌మోహన్ తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**పెద్దమందడి మే 23 ప్రభాతవార్త:** పెద్దమందడి మండలం జగత్‌పల్లి గ్రామంలో ఎంట్ల ఆంజనేయులు మృతి చెందాడు. ఈ విషయాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులు గట్టు యాదవ్ సమన్వయకర్త తూడి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వారు వెంటనే స్పందించి మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ దహన సంస్కారాల నిమిత్తం రూ. 5 వేలు ఆర్థిక సాయం అందించారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు ఎంట్ల ఆంజనేయులు ఇంటి దగ్గరకి వెళ్లి మృతుని కుటుంబ సభ్యులకు సమన్వయ కర్త శ్రీనివాస్ రెడ్డి పంపిన రూ.5 వేలు ఆర్థిక సాయాన్ని అందజేసి, కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ఇచ్చారు. ఆర్థికసాయం అందజేసిన వారిలో కాంగ్రెస్ నాయకులు శేషయాదవ్, మేస్త్రి చంద్రయ్య, బోడి బుడ్డన్న, రమేశ్ యాదవ్, బిట్లి పర్వతాలు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మనస్తాపంతో యువకుడి ఆత్మహత్య

**పెద్దమందడి మే 23 ప్రభాతవార్త:** మండల పరిధిలోని జగత్‌పల్లి గ్రామంలో భార్యభర్తల మధ్య కుటుంబ కలహాలతో మనస్తాపానికి గురై అంజి (36) అనే యువకుడు ఆత్మహత్య పాల్పడిన సంఘటన గురువారం వెలుగు చూసింది పోలీసుల సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి జగత్‌పల్లి గ్రామానికి చెందిన ఎంట్ల అంజి మేస్త్రి పని చేసుకుంటూ జీవనం సాగించేవాడు 2010 లో రాయిగడ్డ కు చెందిన సుజాత అనే మహిళతో వివాహం కాగా , వారికి ఇద్దరు సంతానం కుమార్తె,కుమారుడు ఉన్నారు. ఈ క్రమంలో గత కొన్ని సంవత్సరాల నుంచి భార్యభర్తల మధ్య గొడవల కారణంగా కాపురానికి దూరంగా ఉంటున్నారు. తాగుడుకు బానిసైన అంజి బుధవారం గ్రామ సమీపంలోని సుదర్శన్ రెడ్డి వ్యవసాయ పొలంలో చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకోగా గురువారం వెలుగులోకి వచ్చింది మృతుని తల్లి ఎంట్ల నారమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ శివకుమార్ తెలిపారు.

## 33 కేవి విద్యుత్ లైన్ మరమ్మత్తు ప్రారంభించిన విద్యుత్ శాఖ



**రేవల్లి మే23 ప్రభాతవార్త:** రానున్న వర్షాకాలం నేపధ్యంలో మండల పరిధిలోని ఎలాంటి విద్యుత్ సరఫరా సమస్యలు లేకుండా ఉండేందుకు మండల విద్యుత్ శాఖ ఏ ఈ శ్రీశైలం ఒక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నారు. వాటిలో భాగంగా వనపర్తి లోని విద్యుత్ ముఖ్య ఉపకేంద్రం నుండి మండలాల్లోని ఉన్న చెన్నరం, రేవల్లి, బండరాయిపాకుల గ్రామల్లో ఉన్న ఉప కేంద్రాలకు విద్యుత్ సరఫరా చేసే 33 కే వి విద్యుత్ వాడుక నేపథ్యంలో విద్యుత్ స్తంభాలు మధ్య సుమారు 120 మీటర్ దూరంతో వేశారు. కానీ నేటి విద్యుత్ వినియోగం విపరీతంగా పెరగడం వల్ల విద్యుత్ లైన్‌లోని తీగలు తీవ్ర ఒత్తిడి గురై గాలులు, వర్షాలకు ఒకదానకి మరొకటి తగిలి విద్యుత్ సరఫరా అటంకం కలిగిస్తున్నాయి ఈ సమస్య పరిష్కారం కోసం విద్యుత్ శాఖ ఏ ఈ శ్రీశైలం లైన్‌లో ఉన్న స్తంభాల మధ్య ఇంటర్మీడియట్ స్తంభాలు ఏర్పరచి విద్యుత్ తిగలు సరిచేయాలని పై అధికారులకు సూచించారు. అందుకు వారు అంగీకారం తెలపడంతో వనపర్తి నుండి బండరాయిపాకుల ఉపకేంద్రం వరకు సుమారు 96 ఇంటర్మీడియట్ స్తంభాలు నూతనంగా ఏర్పాటు చేయుటకు విద్యుత్ శాఖ ఏఈ శ్రీశైలం గురువారం పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ ఏఈ శ్రీవైలం మాట్లాడుతూ అప్పట్లో దూరం ఎక్కువగా స్తంభాలు పతడంతో అధిక విద్యుత్ వినియోగం వల్ల విద్యుత్ లైన్‌లో తరచూ సరఫరా సమస్యలు వస్తున్నాయి అని ఇప్పుడు ఈ ఇంటర్మీడియట్ స్తంభాలు పాతడం వల్ల లైన్ పై ఒత్తిడి భారం తగ్గి మెరుగైన సరఫరా చేయగలం అని తెలిపారు. అందుకు సకాలంలో స్పందించి సహకరించిన పై అధికారులకు ముఖ్యంగా ధన్యావాదాలు చెప్పారు.

## కొనసాగుతున్న కేంద్ర బృందం ప్రభుత్వ కార్యాలయాల పనితీరు పరిశీలన



ప్రభుత్వ శాఖల పనితీరును పనిశీలిస్తున్న కేంద్ర బృందం సభ్యులు

**తెల్కపల్లి,మే 23 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాల పరిశీలన కేంద్రం సర్వీసుల ఏఎస్ఓల పరిశీలన కొనసాగుతున్నట్లు ప్రభుత్వ కార్యాలయాల అధికారులు తెలిపారు. నాలుగో రోజు గురువారం మండల కేంద్రంలోని గ్రామీణ నీటి సరఫరా, మిషన్ భగీరథ అసిస్టెంట్ ఇంజనీర్లతో వారి శాఖ పనితీరుపై వివరాలు సేకరించడం జరిగిందని అదేవిధంగా గ్రామాలలోని చౌకధర దుకాణాన్ని సందర్శించి డీలర్ ద్వారా నిత్యావసర సరుకుల సరఫరా గురించి వివరాలు సేకరించినట్లు తెలిపారు. కామన్ సర్వీస్ సెంటర్‌ను సందర్శించి ప్రజలకు ఏ విధంగా ఈ సెంటర్ ఉపయోగపడుతుందో అనే సమాచారం సేకరించారు. కొందరు గ్రామ మహిళలతో,రైతులతో మాట్లాడి వారి జీవన విధానం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ఏఎస్ఓల బృందంతో పాటు ఎంపిడిఓ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాలకు ఏకరూప దుస్తుల క్లాత్ అందజేత

**తెల్కపల్లి,మే 23 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంలో గురువారం మండల విద్యాధికారి చంద్రుడు నాయక్ అధ్యక్షతన ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఏకరూప దుస్తులు కుట్టించేందుకు అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, అన్ని గ్రామాల మహిళా సంఘాల అధ్యక్షులతో సమావేశం నిర్వహించినట్లు మండల విద్యాధికారి ఎస్. చంద్రుడు నాయక్ తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థులకు ఏకరూప దుస్తులు కుట్టేందుకు ఆయా గ్రామాల మహిళా సంఘాల సభ్యులు, ప్రతినిధులతో మాట్లాడి తీర్మాణం చేసి ఏకరూప దుస్తులను విద్యా సంవత్సరం పాఠశాలలు పున: ప్రారంభమైన నాటికి అన్ని పాఠశాలల విద్యార్థులకు అందించాలని వారికి సూచించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు బాలస్వామి, మల్లికార్జున్, మండల మహిళా సమాఖ్య ప్రతినిధులు నిరంజన్, మహిళా సంఘాల అధ్యక్షులు, మండల విద్యా వనరుల కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.



ఏకరూప దుస్తుల క్లాత్ అందజేస్తున్న ఎంఈఓ